# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 08
సంచిక : 1

## నేపథ్యం: సద్గురు సుబ్బరామయ్య సార్ తో భక్తుల అనుభవాలు

ఆషాఢ పౌర్ణమి
21 July 2024

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ సత్సంగం లో మనలో బాగా పాతుకు పోయిన చెడ్డ సంస్కారాలను ఎలా తీసివేసుకోవాలో వివరిస్తారు. ఆ పద్ధతులను మనము తెలుసుకొని మన యొక్క సంస్కారాలను మార్చుకునే ప్రయత్నం చేస్తూ సద్గురువుకు దక్షిణ సమర్పిద్దాం! |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్  ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

అనసూయాత్రి సంభూత దత్తాత్రేయ మహామతే|
సర్వదేవాధి దేవత్వం మమచిత్తం స్థిరీకురు||

తా|| అత్రి అనసూయల దీపకుడిగా ఉద్భవించిన వాడు, బుద్ధి జ్ఞాన స్వరూపుడు, సర్వ దేవతలలో నిండిన దైవత్వం కల శ్రీ దత్తాత్రేయ స్వామి నా మనస్సు నీ మీద స్థిరముగా నిలుపుము!

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 2 |
| 2 | సమర్ధ సద్గురువు | 4 |
| 3 | దైవం మానుష రూపేణ | 49 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి





సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

సామాన్యులమైన మనకు “భగవంతుడు” ఉనికి ఎలా తెలుస్తుంది? అత్యద్భుతమైన “భగవంతుని అనుగ్రహము” ఎలా అనుభవమవుతుంది? ఆశ-వ్యామోహాలకు లోబడక “ధర్మాచరణ” ఎలా సాధ్యము అవుతుంది? “నిష్కామ కర్మ” చేయాలి అన్న ప్రేరణ ఎక్కడ నుండి కలుగుతుంది?

**ఈ ప్రశ్నలన్నింటికి సమాధానము - సద్గురువు, సద్గురుని జీవనం, సాంగత్యం, ఆశ్రయము, సేవ** అని శ్రీ భరద్వాజ మాస్టారి ప్రతి రచనలో ప్రస్ఫుటిస్తుంది.

ఎవరు అట్టి సద్గురువు? ఆ సద్గురుని లక్షణాలు ఏమిటి? అను ప్రశ్న వెంటనే మనకు ఉదయిస్తుంది. దైవీ సంపద లక్షణాలు జీవనంలో ప్రతిబింబిస్తూ, “సర్వ సమర్ధత్వం, సర్వజ్ఞత్వం, సర్వ వ్యాపకత్వం” ప్రకటమైన వారే “సద్గురువు” అని శ్రీ భరద్వాజ మాస్టారి రచనలో తెలుస్తుంది.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధగ్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ లో దైవీ సంపద ప్రస్ఫుటించటం "పరోపకారార్ధ మిదం శరీరం" అనే పుస్తకంలో చూడవచ్చు. ఈ చిన్న పుస్తకంలో **శ్రీ సార్ ద్వారా ఎందరో సన్నిహితులకు ప్రకటమైన అనుభవాలు శ్రీ సార్ సద్గురు తత్వానికి దర్పణం పట్టడమే కాక, అట్టి సద్గురువు తనను ఆశ్రయించిన వారికి "ఆశ్రిత కల్పవృక్షమై", వారిచే సులభ రీతిలో "ధర్మాచరణ" చేయించి, "నిష్కామకర్మ" లో భాగం చేసి, "సద్గురు అనుగ్రహానికి" పాత్రులు అయ్యేటట్లు ఎలా చేస్తారో తెలుపుతున్నాయి.** ఈ పుస్తకము చదివిన వారందరూ "నిత్య సత్యులైన" శ్రీ సార్ కృపను పొందాలని ప్రార్ధన.

- శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్







శ్రీ షిర్డీ సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దగ్గాస్వామి

# సమర్ధ సద్గురువు

ఈ అధ్యాయములో శ్రీ సార్ తో సాంగత్యం లభించిన వారి అనుభవాల ననుసరించి, సమకాలిన మహాత్ముల ప్రశంసల ఆధారంగా, శ్రీ సుబ్బరామయ్య సార్ ను "సమర్ధ సద్గురువు" గా గుర్తింపు కలిగించే లీలలు సమీకరించుకుందాము.

**గొప్ప మహనీయులు**

15. 8. 2020 శనివారం రాత్రి శ్రీ వేణుగోపాల్ గారికి మాస్టారు గారు ప్రసాదించిన స్వప్న దర్శనంలో **శ్రీ కసుమూరు మస్తానయ్య స్వామి, శ్రీ సుబ్బరామయ్య సార్ ఒకటే** అని చెప్పిన విషయాన్ని ఇలా తెలుపుతున్నారు-


వేణుగోపాల్ గారు గొలగమూడి లో ఉన్నారు. తనకు తెలిసిన మిత్రుల ద్వారా శ్రీ భరద్వాజ మాస్టర్ గారు విద్యానగర్ వచ్చి ఉన్నారు అని తెలిసింది. విద్యానగర్ వెళ్లి మాస్టర్ ని దర్శించుకోవాలి అని మనసులో అనుకుంటూ ఉండగానే మాస్టర్ గారు గూడూరు మీదుగా ఒంగోలు వెళ్లిపోయారని తెలిసి "అయ్యో మాస్టర్ గారిని చూచి చాలా కాలం అయ్యింది కదా దర్శించుకోలేక పోయానే" అని చాలా ఆవేదన చెందారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అలానే స్వప్నంలో రెండు రోజులు గడిచిపోయాయి. తర్వాత మరలా మాస్టర్ గారు విద్యానగర్ వచ్చారని తెలిసింది. గొలగమూడి నుంచి వేణుగోపాల్ గారు మరికొంతమంది సత్సంగ సభ్యులతో (జయమ్మ, జయచంద్రా రెడ్డి గారు) కలిసి విద్యానగర్ వెళ్లారు. ఆ దంపతులు మాస్టారు గారు ఉండే తపోవనం లోపలికి వెళ్లారు. వీరు మాత్రం బయట చెట్టు కింద మాస్టారు గారు ఇంతకు ముందు నిలబడి ఉన్న ప్రదేశంలో నిలుచుని మాస్టార్ గారికి పాద నమస్కారం చేసుకొని చాలాకాలం అయింది కదా అనుకొని, లోపలికెళ్ళి మాస్టర్ గారికి తనివితీరా పాద నమస్కారం చేసుకొని, కుడి అరికాలి భాగాన్ని ముద్దు పెట్టు కున్నారు.


అంతలో మాస్టర్ గారు **కసుమూరు దర్గా లో ఉన్నది ఎవరు అనుకున్నావు? పి. సుబ్బరామయ్య అని చెప్పి, మహాత్ములను సేవించు అని ఒక కొబ్బరికాయ వీరికి ఇస్తూ దీనిని సమాధికి అర్పించు** అని చెప్పారు. ఆ తర్వాత మాస్టర్ గారి మీద ఇంకా పూర్తిగా విశ్వాసం లేని ఎవరో అపరిచిత వ్యక్తి కూడా అక్కడ కనిపించారు. మాస్టర్ గారు విదేశాల నుండి తిరిగి వచ్చి అందరికీ గిఫ్ట్ లు ఇస్తున్నారు వీరికి రెండు పెన్నులు, రెండు బ్రష్ లు, రెండు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

స్పూన్లు ఇచ్చారు. ఆ అపరిచిత వ్యక్తికి కూడా రెండు పెన్నులు, రెండు స్పూన్లు ఇచ్చారు. అంతలోనే ఆ వ్యక్తికి మాస్టర్ గారి మీద ఎంతో భక్తిశ్రద్ధలు ఏర్పడ్డాయి.

ఆ సమయంలో లో వేణు గోపాల్ గారికి **శ్రీ సుబ్బరామయ్య సార్ నీ గురువు, వారిని గొప్పగా సేవించుకో అని మాస్టర్ గారు** ఆదేశించారని మనసులో స్పురించింది. అదేవిధంగా మాస్టర్ గారు ఇచ్చిన గిఫ్ట్ లు రెండు బ్రష్ లుకు సంకేతం శ్రీ సాయి మాస్టర్ నిలయాన్ని శుభ్రంగా ఉంచమని, రెండు స్పూన్లు అంటే అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వర్తించమని, రెండు పెన్నులకు సంకేతంగా శ్రీ సుబ్బరామయ్య సార్ రాసిన పుస్తకాల ముద్రణ, ప్రచారం కొనసాగించమని మాస్టర్ గారు చెప్పారనే భావన వీరికి కలిగింది.


పై స్వప్నం ద్వారా మహాత్ములకు భేదం లేదని మరియు వేణుగోపాల్ గారికి భవిష్యత్తు కర్తవ్యం శ్రీ మాస్టర్ గారు బోధించారనిపిస్తుంది. అంతేగాకుండా ఈ స్వప్నం కసుమూరు మస్తాన్ బాబా లీలలు సేకరించడానికి ప్రేరణగా నిలిచింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**ధర్మాచారణ : చుక్కాని - దారా నాగేశ్వర రావు గారు, దమ్మపేట**

ఆధ్యాత్మికతకి ధర్మాచరణ మూలస్తంభము అని శ్రీ మాస్టారి రచనలు అన్ని తెలుపుతాయి. సార్ నా చేత ఆచరింప చేయటం వలన సార్ దగ్గరికి రాకముందు, వచ్చిన తర్వాత జీవితానికి ఎంతో మార్పు ఉన్నది. నా దగ్గర డబ్బు ఉంటే సామాన్యంగా దాన్ని ఎలా ఎక్కువ చేసుకోవాలి అని ఆలోచిస్తూ వడ్డీలకు తిప్పటం జరిగేది. అలాంటిది సార్ గారు "బ్యాంకులో వేసుకుంటే అది నలుగురికి ఉపయోగపడుతుంది. అది ఎంతో పుణ్యం. అంతేగాని వడ్డీలకు తిప్పకూడదు" అని చెప్పారు. సార్ మాట, ఆ సంకల్పబలం వలన వెంబడే నాలో మార్పు వచ్చి ఇంక ఎన్నడూ అలా చేయలేదు. నేనే కాకుండా మా పిల్లలకి అలాంటి ఆలోచనలు రాలేదు. అంతేకాకుండా మా అల్లుడు గారు వారికి సంబంధించిన బంధువులకు కావాల్సిన ఆర్థిక సాయం చేసాడు. కొన్నాళ్ళ తరువాత 20 వేల రూపాయలు వడ్డీ మా అల్లుడు గారుకి ఇస్తే, దానిని వెనుకకు ఇచ్చి వేస్తూ 'నేను మీకు ఆర్థిక ఇబ్బంది ఉంది కాబట్టి ఇచ్చాను అంతేగానీ వడ్డీకి ఇవ్వలేదు' అని చెప్పారు.


**కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. గొలగమూడికి వచ్చినప్పుడు ప్రదక్షిణలు చేయండి. తడిగుడ్డతో ప్రదక్షిణలు చేయండి** అని సార్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

చెప్పేవారు. ఆయన యొక్క సంకల్పం వలన అప్పటి నుంచి ఇప్పటికి కూడా ఏ ఇబ్బంది రాలేదు. అంతేకాకుండా ఎంతటి వర్షం వచ్చినా ప్రదక్షిణలు చేయాలి అనే ఉత్సాహం సార్ సంకల్పం వలన మాత్రమే అది సాధ్యం అవుతున్నది.


**నెల నెలా గొలగమూడి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటే చాలా మంచిది** అని ఒకసారి సార్ చెప్పారు. అప్పటి నుండి ప్రతి నెల స్వామి దర్శనానికి వెళ్లడం జరుగుతోంది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా అవన్నీ కూడా స్వామి దయ వలన ఆ ఇబ్బందులన్నీ ప్రక్కకు జరుగుతున్నాయి. ఒకసారి కాలు విరిగింది. కట్టు కట్టించుకున్నాను. ఆరాధనకు రావటానికి రిజర్వేషన్లు లేకుండా రైల్లో ప్రయాణం చేస్తూ గొలగమూడి స్వామి దర్శనానికి వచ్చాను. సార్ నాతో "మీరు స్వామి ప్రేరణ వలన వచ్చారు, అందువల్ల మీకు ఇబ్బంది జరగదు. మీకు ఏం చేయాలనిపిస్తే అది చేయండి" అని చెప్పారు. అప్పుడు స్వామికి ఎప్పుడు చేసే పొర్లుదండాలు కూడా పెట్టాను. ఏ ఇబ్బందీ కలగలేదు. ఇది కేవలము సుబ్బరామయ్య సార్ ప్రోత్సహించి ధైర్యం చెప్పి చేయించటం వల్ల మాత్రమే జరుగుతోంది. అంతా ఆయన దయ.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సార్ చెప్పినది: **మనము అధర్మంగా సంపాదించినది నలుగురికి ఇస్తే మనం చేసిన కర్మలో వారు కూడా భాగమవుతారు. ఆస్తులు ఎలా ఇస్తామో అలానే కర్మలు కూడా వస్తాయి. అందువలన చాలా జాగ్రత్తగా ఉండాలి** అని చెప్పారు. నేను ఇతరులకు ఉపయోగపడుతూ ఉంటాను, వీలైనంత ఎవరికైనా సహాయం చేయడం వలన స్వామి నా (నడవడిలో) తప్పులు ఉన్నా కూడా నన్ను మంచి మార్గంలో పెట్టారు అని సార్ బ్రహ్మం గారి మఠం దగ్గర సత్సంగంలో చెప్పారు.

స్వామి మందిరంలో ప్రదక్షిణలు చేసి వచ్చిన తర్వాత సాయి మాస్టర్ నిలయంలో ఉండి ఏదైనా ఊసుపోని కబుర్లు చెప్తూ ఉంటే సార్ వచ్చి ఎంతో పరుషంగా మాట్లాడుతూ **"మీరు ఎందుకు ఇక్కడికి వచ్చింది. మీరు ఇంకా కొత్తగా కర్మ తెచ్చుకోవటానికి కాదు కదా"** అని చెప్పి గొలగమూడిలో కాలాన్ని సద్వినియోగం అయ్యేటట్లు చేసేవారు.


ఒకసారి వెంకయ్య స్వామి కలలో **"అందరూ చెప్పే వాళ్లే చేసే వాళ్ళు లేరయ్యా"** అని చెప్పినప్పుడు ఆ విషయం సార్ కి చెప్పాను. వారు అవును ఎవరూ కూడా స్వామి చెప్పిన వెంబడే క్షుణ్ణంగా చేయలేరు. మనం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

ప్రయత్నం చేస్తూ ఉంటే తప్పులు జరుగుతున్నా, స్వామే మన చేత వాటిని సరి చేయిస్తారు అని అన్నారు.

ఒంటిపూట బడులు అని పొద్దున పూట స్వామికి ఇచ్చిన టైంకి రెండు నిమిషాలు ముందుగా వెళ్ళిపోతుంటే స్వామి ఒకరోజు రాత్రి కలలో రెండు నిమిషాలు సూచించారు. ఆ విషయం సార్ కి చెబితే సార్ **"స్వామికి ఇచ్చిన సమయం చేస్తూ ఉంటే ఎనలేని సంపద వస్తుంది. అనంత కరుణామయుడు యొక్క కృప కలగాలి అంటే ఆయనకు ఏది ఇస్తామని చెప్పామో దాన్ని నిరంతరము ఇవ్వటానికి ప్రయత్నం చేస్తూ ఉంటే ఆ భగవంతుడు ఎనలేని సంపదను ఇస్తాడు"** అని చెప్పారు. ఇదంతా కేవలము సుబ్బరామయ్య గారి యొక్క సూచన ప్రకారం, వారి సంకల్ప ప్రకారము జరుగుతున్నాయి, అంతేగాని నేనే చేస్తున్నాను అని అనుకోవటం అహంకారమే అవుతుంది.

ఆరాధనప్పుడు గొలగమూడిలో ఒకరోజు స్వామి యొక్క భిక్ష దొరకదు. అలాంటప్పుడు ఏ మాత్రం నీరసంగానీ అలసట ఉండదు. అది కేవలం సార్ నియమం పెట్టి ఆచరింప చేయిస్తున్నారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

## సర్వజ్ఞుడు


శ్రీ సార్ సాంగత్యం లో సహజంగా, ఆకాశంలో నక్షత్రాల వలే, వారి సర్వజ్ఞత్వం ప్రకటం అయ్యేది. అది మనను సన్మార్గ వర్తనము గావించేదిగా ఉండేది. ఒకరోజు బ్రహ్మం గారి మఠంలో సార్ సాయి సుబ్రహ్మణ్యంతో మాట్లాడుతూ "నాంపల్లి బాబా గారి దగ్గర పూజారిగా ఉన్న రాజుకి ఉత్తరం వ్రాయాలని" చెప్పారు. సార్ ఆ ఉత్తరంలో **"నువ్వు కానీ, నేను కానీ ఎంత కాలం ఉంటామో తెలియదు. నాంపల్లిబాబా భక్తుల అనుభవాలు జాప్యం చేయక సేకరించు."** అని రాజు గారికి చెప్పారు. ఒక వారం తర్వాత ఒక రోజు బ్రహ్మంగారి మఠంలో సత్సంగం చేస్తున్న సార్, రాజు గారి నుండి వచ్చిన ఉత్తరంలో “నాంపల్లి బాబాగారు సమాధి అయ్యారు” అన్న విషయం చూపుతూ, సాయి సుబ్రహ్మణ్యం వంక చూసి కళ్ళతో సైగ చేసారు. ఈ విషయం గూర్చే క్రిందటి వారం నీచే వ్రాయించిన లెటర్ లో ప్రస్తావించినది అన్నట్లు. దానితో సార్ కి భవిష్యత్తులో జరిగే ప్రతి విషయం తెలుస్తుందని, మహనీయుల దివ్య లీలలు ఎంత ప్రాముఖ్యమో సాయి సుబ్రహ్మణ్యంకు మరోసారి ఎరుక కలిగింది. **శ్రీ సార్ త్రికాలజ్ఞులు!**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ప్రతి సంవత్సరం ఆగస్ట్ 24వ తేదీ శ్రీ వెంకయ్యస్వామి ఆరాధన సందర్భంగా గొలగమూడి శ్రీ సాయిమాస్టర్ నిలయంలో 23, 24వ తేదీలు మూడు పూటలా భోజనాలు మరియు 25వ తేదీన ఉదయం ఫలహారం భక్తులకు పెడతారు. 2012 ఆగస్టు 25వ తేదీ ఉదయానికి శ్రీ సాయిమాస్టర్ నిలయంలో 20 మంది భక్తులు ఉన్నారు. ఆ రోజు ఉదయము ఫలహారం కింద ఉప్మా చేయాలని అనుకుని ఎంతమందికి వండాలి అని దమ్మపేట నాగేశ్వరరావు గారు సార్ ని అడిగారు. సార్ 10 కేజీలు వండమన్నారు. ఉన్నది 20 మంది కదా ఒకటి, రెండు కేజీలు సరిపోతుంది అని నాగమణి గారు రెండు కేజీలు ఉప్మా చేశారు. తినే సమయానికి చాలామంది భక్తులు వచ్చారు. వారందరికీ ప్రసాదం పెట్టినట్లు కొంచెం పెట్టారు. వెంటనే పది కేజీల ఉప్మా చేస్తే మొత్తం అయిపోయింది. సార్ కి ఎంతమంది వచ్చేది తెలుసు! అట్టి **మహాత్ముల మాటలను మారు ప్రశ్న లేక ఆచరించిన వారు మేలుపొందటం తథ్యం!**


ఏ సమయంలో ఏ పని చేయిస్తే ఆ భక్తుడికి భగవంతుడి మీద మనస్సు లగ్నం అవుతుందో సార్ కి స్పష్టంగా తెలుసు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ప్రసాద్ కి పెళ్ళయిన తర్వాత సుమారు రెండు నెలలకు (జూన్ లో) సార్ ప్రసాద్ తో "స్వామి గురించి చిన్న పుస్తకాలలో ఉన్న ప్రతి లీలను ఒకటి రెండు వాక్యాలతో వ్రాసి పెట్టుకుంటే, ఎవరైనా ఏదైనా లీల చెపితే ఆ లీల గ్రంథస్థం చేసామో లేదో తెలుస్తుంది" అని చెప్పారు. స్వామి లీలలను ప్రసాద్ ఒకటి, రెండు వాక్యాలలో వ్రాస్తూ ఉండటం వలన అతని మనస్సు అంతా స్వామి మీదే లగ్నం అయ్యింది. ప్రసాద్ వ్రాసినది ఏనాడూ సార్ ఉపయోగించిన దాఖలాలు లేవు. అంటే ఆగస్టులో స్వామి ఆరాధనకు స్వామి మీద మనస్సు ఉండేటట్లు చేయటమే సార్ యొక్క ఉద్దేశ్యం!అది కూడా రెండు నెలల ముందర నుండే!

ఒకసారి ప్రసాద్ విజయవాడ నుండి గొలగమూడి వస్తూంటే సార్ ఫోన్ చేసి ఒక స్వామి లీల ఏ పుస్తకంలో ఉంది అని అడిగారు. ప్రసాద్ చెప్పలేక పోయాడు. ఆ క్షణం నుండి గొలగమూడి వెళ్ళే దాకా స్వామి స్మరణతో సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగాడు. సార్ ఫోన్ చేసే దాకా స్వామి స్మరణ లేదు. సర్వజ్ఞులైన సార్ ప్రసాద్ కి ఫోన్ చేసి **సద్గురు**

**దర్శనానికి నామస్మరణతో రావాలి** అని చెప్పకనే చెపుతూ ఆ విధంగా దర్శనానికి రప్పించుకున్నారు.


సాయి సుబ్రహ్మణ్యం హాస్పిటలైజ్ అయినప్పుడు అచ్చటి ఆహారము, ఇతర పరిస్థితుల వల్ల రాత్రి నిద్ర సరిగా పట్టేది కాదు. అప్పటి వరకు గొలగమూడి లో సార్ సాంగత్యంలో ఉన్నంతగా భగవంతుని స్మరణ కూడా జరిగేది కాదు. రెండవరోజు శ్రీ సార్ ఫోన్ చేసి సాయి వాళ్ళ అమ్మగారితో "అమ్మ! మీరు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన తరువాత ఇంటికి వెళ్ళేటప్పుడు ఒకసారి కారులో అయినా సాయిని ఇక్కడకు తీసుకువచ్చి, స్వామికి కృతజ్ఞతగా దండం పెట్టి వెళ్లి పొండి" అని చెప్పారు. శ్రీ సార్ మాటలలో ఏమి మహత్యం ఉందో కానీ సాయి ఆలోచన అంతా శ్రీ సార్, స్వామి మీదకు వెళ్ళింది. సాయికి తాను పాలు ఎక్కువగా త్రాగటం వల్లనే నిద్ర పట్టటం లేదు అనే ఎరుక కలిగించారు. పగలు పడుకోబోతే ఒక డాక్టర్ వచ్చి పగలు పడుకుంటే రాత్రి నిద్ర ఎలా పడుతుంది అని అనటంతో పగలు అంతా సార్, స్వామి స్మరణతో గడవటం వల్ల రాత్రి నిద్ర పట్టేది. సాయి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

త్వరగా కోలుకొని, తిరుగు ప్రయాణంలో 3 రోజులు సార్, స్వామి సన్నిధిలో గడపడం జరిగింది. **ఏ పరిస్థితులలోనైనా సద్గురు స్మరణ ప్రదాత శ్రీ సార్.**

శ్రీ సార్ సత్సంగం, హెచ్చరికల కారణంగా తరువాత నెల రోజులు సాయి దమ్మపేటలో రెస్ట్ తెసుకోవలసి వచ్చినా, ఆ నెల వ్యర్ధ సంభాషణలతో (పరామర్శలతో) గడపక, అతను స్వామి స్మరణలో గడిపేలా చేసారు. లౌకికంగా కష్ట కాలమే అయినా, వ్యర్థ ఆలోచనలతో సంభాషణలతో, ఆరోగ్య జాగ్రత్తల నెపంతో సార్ స్మరణ నుండి తొలగనీయక వారి కృప, సర్వ సమర్ధత, ప్రేమలతో నిరంతర స్మరణ ప్రదాతగా నిలిచారు. అలానే సాయి PhD చదివేటప్పుడు ఎన్నో భయాలను, అపోహలను తొలగించి, వారి సన్నిధికి రప్పించుకుంటూ, ఆరోగ్యం ప్రసాదిస్తూ, చదువులో ఏమాత్రం వెనకబడకుండా ఆత్మ స్థైర్యాన్ని ప్రసాదిస్తూ నిరంతర స్మరణతో ఎన్నో దివ్యానుభవాలతో నడిపించారు.


సాయి పోస్ట్ డాక్టరేట్ కోసం France చదువుకు వెళ్ళినప్పుడు మరల మరపు వచ్చిన సన్నివేశంలో “నువ్వు అక్కడ చేసేవి నాకు తెలుస్తాయి” అన్న అనుభవములు ఇస్తూ, వాచా “నువ్వు అక్కడ చేసేవి నాకు ఎలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధద్దాస్వామి

తెలుస్తాయి?" అన్న చురకవేసి మరుపును తొలగించి మరల నిరంతర స్మరణ వైపు నడిపించారు. **నిరంతర స్మరణ ప్రదాత శ్రీ సార్ !**

హైమవతి (అమ్మలు, హైదరాబాద్ ) 2003 నుంచి నెలకు రెండుసార్లు రిజర్వేషన్ లేకుండా విజయవాడ - నెల్లూరు - విజయవాడకి ప్రయాణం చేసేవారు. ఒకసారి ఆమె సార్ కి చెప్పి పినాకిని ఎక్స్ప్రెస్ లో విజయవాడకు బయలుదేరాలని రైల్వే స్టేషన్ కి వచ్చేసరికి ట్రైన్ ప్లాట్ఫారం మీద ఉంది. ఆమె టికెట్ తీసుకోకుండానే ట్రైన్ ఎక్కి విజయవాడలో దిగిన తర్వాత టికెట్ కలెక్టర్ కి టికెట్ డబ్బులు ఇచ్చారు. రెండు వారాల తర్వాత ఆమె సార్ దగ్గరకి వెళ్లినప్పుడు సార్ ఆమెతో "అక్కడ ఎందుకు డబ్బులు ఇచ్చావు, ఇక్కడ కదా డబ్బులు ఇవ్వాల్సింది" అని అన్నారు. ఇట్టి చమత్కారముతో శ్రీ సార్ తమ కృపను, సర్వజ్ఞత్వాన్ని తెలియపరిచారు.

సర్వజ్ఞులైన శ్రీ సార్ మనం చేసే ప్రతి పనిని ఎల్లప్పుడూ గమనిస్తూ, మన మంచి పనులను, స్వామి కృపను కలిగించే ఆచరణను ప్రోత్సహిస్తూ ఉంటారు అనేది ఎందరి అనుభవమో ! "మాస్టర్ అంటే దైవం" అన్న పుస్తకం 15 రూపాయల ఖరీదు అయినా సార్ చాలా మందికి ఫ్రీగా

ఇచ్చారు. కొంతమంది హైమవతిని ఆ పుస్తకం కావాలని అడిగారు. ఆమె తరువాత వారం సార్ ని ఆ పుస్తకాలు ఇవ్వమని అడిగింది. సార్ రెండు పుస్తకాలు మళ్ళీ ఫ్రీగా ఇచ్చారు. ఆమె మాత్రం హుండీలో 30 రూపాయలు వేసింది. ఆ విషయం ఆమె సార్ కి చెప్పలేదు. మళ్లీ తర్వాత ఇంకో ఇద్దరు ఆ పుస్తకం కావాలని అడిగారు. తరువాత వారం గొలగమూడి వెళ్ళినప్పుడు మళ్లీ రెండు పుస్తకాలు సార్ ని హైమవతి అడిగింది. సార్ ఫ్రీ గా ఇచ్చారు. 'సార్ డబ్బులు తీసుకోండి' అని హైమవతి అంటే సార్ **"నువ్వు ఎలాగూ హుండీలో వేస్తావు కదా"** అన్నారు!

స్వామి సేవలో ఇబ్బంది రాకుండా చూడటం, వచ్చే ఇబ్బందులను తొలగించటం శ్రీ సార్ వివిధ రీతులలో చేసేవారు.


ఒకరోజు ఉదయం గొలగమూడి నుండి బయలుదేరేటప్పుడు సార్ హైమవతితో ఎలా వెళతావో ఏమిటో అన్నారు. హైమవతి వెళ్లాల్సిన ట్రైన్ వెళ్ళిపోయి మళ్లీ వేరే ట్రైన్ కోసం వెయిట్ చేసి ఈవినింగ్ కి ఇంటికి వెళ్లింది. విజయవాడ నుండి గొలగమూడి, గొలగమూడి నుండి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

విజయవాడకు అర్ధరాత్రి, అపరాత్రి అయినా ప్రయాణం చేసేది కానీ ఎప్పుడూ ఆమెకు శ్రీ సార్ చిన్న ఇబ్బంది కూడా కలగనివ్వలేదు.

ఒకసారి ఒక తెలిసిన ఆవిడ హైమవతితో విజయవాడ నుండి గొలగమూడికి వస్తున్నారు. ఆమెతో హైమవతి 'నేను రైల్వే స్టేషన్ వచ్చేసరికి లేట్ అవుతుంది. అందువలన టికెట్ మీరు తీసుకోండి' అని చెప్పింది. ఆవిడకి ఆమె టికెట్ తీసుకోమన్నట్లు అర్ధమైంది. ఆమె అలానే ఆమె టికెట్ మాత్రమే తీసుకున్నారు. హైమవతి స్టేషన్ దగ్గరికి వెళ్ళేసరికి రెండు గంటల ఇరవై నిమిషాలు దాటింది. ఆవిడను టికెట్ అడిగితే ఆమె తీసుకోలేదన్నారు. కౌంటర్ దగ్గరికి వెళ్లి టికెట్ తీసుకొని మళ్ళీ ట్రైన్ ఎక్కేసరికి కనీసం 15 నిమిషాలు పడుతుంది. రెండు గంటల 30 నిమిషాలకు ఆ ట్రైన్ స్టార్ట్ అవుతుంది. అప్పుడు హైమవతి సార్ కి మనస్సులో ఇలా చెప్పుకున్నది 'సార్! మీ ఇష్టం. నేను టెన్షన్ తట్టుకోలేక పోతున్నాను. టికెట్ కొనటానికి వెళుతున్నాను. మీరే దిక్కు' అని. హైమవతి టికెట్ తెచ్చి తన సీట్ లో కూర్చున్న తరువాత మాత్రమే ట్రైన్ కదిలింది.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధగ్గాస్వామి


విజయవాడలో మాస్టర్ గారి పుస్తకాలు, జ్ఞానేశ్వరి భగవద్గీత పుస్తకాల మీద 25% డిస్కౌంట్ వచ్చేది. అందువలన సార్ హైమవతి చేత శని, ఆదివారాలు విజయవాడ నుండి ఒంగోలు వచ్చేటప్పుడు, ఆ పుస్తకాలను తెప్పించేవారు. వాటిని ఆ డిస్కౌంట్ ధరలకే భక్తులకు ఇచ్చే సేవ చేసేవారు. ఒకసారి హైమవతి గొలగమూడి నుండి బయలుదేరి వెళ్ళినప్పుడు సార్ ఆమెతో “నువ్వు ఈసారి వచ్చేటప్పుడు ఏ పుస్తకాలు తీసుకు రావాలో ఉత్తరం వ్రాస్తాను” అన్నారు. కానీ శుక్రవారం మధ్యాహ్నం దాకా సార్ దగ్గర నుండి హైమవతికి ఉత్తరం రాలేదు. ఆమె ఆ రోజు సాయంత్రం 4 గంటలకు సార్ కి ఫోన్ చేద్దామనుకుని నిద్ర పోయింది. ఆమె లేటుగా నిద్ర లేచిన తర్వాత బాధపడి సాయిబాబాకు క్షమాపణ చెప్పుకున్నది. తర్వాత 10 నిమిషాలకు ఆమె అన్నయ్య (ప్రసాద్) ఫోన్ చేసి ఇంతకు ముందే సార్ ఫోన్ చేసి నీవు తీసుకు రావలసిన పుస్తకాల లిస్ట్ చెప్పారు అని ఏ ఏ పుస్తకాలు తీసుకు రావాలో చెప్పాడు. ఆమె సాయిబాబాకు చెపితే సార్ వెంటనే ఫోన్ చేయటం బట్టి సాయిబాబా, సార్ ఒకటే అని అనిపించింది. అంతేగాకుండా ఆ విధంగా స్వామి పుస్తకాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

సార్ ఆమె చేత మోయించి, గురుసేవ చేయించి కర్మని క్షాళన చేశారు అని ఆమె విశ్వాసం.

శ్రీ సాయి మాస్టర్ సమ్మేళనం మందలపల్లిలో జరిగినప్పటి ప్రవచనాలు రికార్డు చేసిన టేప్ సార్ దగ్గరకి వస్తే అవి సార్ విన్నారు. హైమవతి వెళ్లినప్పుడు సార్ ఒక టేప్ ఇచ్చి "ఇందులో శ్రీ అనంత కృష్ణ గారు బాగా చెప్పారు. నువ్వు విను" అని చెప్పారు. శ్రీ అనంతకృష్ణ గారి ప్రవచనంలో **"గురువు దగ్గర ఏదీ దాచకూడదు"** అన్న విషయం ఆమెకు బాగా హత్తుకుంది. సార్ కి ముఖ్యమైన విషయాలు చెప్పలేదే అని ఆమెకు అనిపించి ఆ విషయాలను వివరిస్తూ ఆమె ఉత్తరం వ్రాసింది. తరువాత వారం సార్ ఆమె లెటర్ దగ్గర పెట్టుకుని సార్ ఇంట్లోని దేవుడి గదిలో కూర్చో పెట్టుకుని ఆమె ఏమి చేయాలో చెప్పారు. ఆమెకు సార్ గురువని ఆయనే చెప్పకనే చెప్పారు. అంతేగాకుండా గురువు దగ్గర ఎలా ప్రవర్తించాలో సారే చేయించారు.


పెళ్లికి ముందర సార్ హైమవతికి చెప్పిన మాట "స్వామి చెప్పినట్లు చేస్తే పెళ్లి తరువాత కూడా ఏమైనా ఇబ్బందులు వస్తే ఆయనే సరి చేస్తారు".


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సార్ ఆమోదించిన సంబంధం ప్రకారం ఆమెకు పెళ్లి అయ్యింది. అలానే పెళ్లి తరువాత కొన్ని ఇబ్బందులు వస్తే సార్ సరిచేసి ఆమె కాపురాన్ని ఆనందంగా ఉంచారు.

హైమవతి పెళ్లిలో (ఆదివారం రాత్రి 11 గంటలకు ముహూర్తం) తలంబ్రాలు, మంగళ సూత్రం కనపడకుండా పోయాయి. ఆమె తల్లిదండ్రులు, మిగిలినవారు చాలా కంగారు పడ్డారు. ఆమె సార్ ను తలుచుకుంటున్న సందర్భంలో అవి కనపడి పెళ్లి సజావుగా జరిగింది. తర్వాత రోజు సార్ కి ఆమె అన్నయ్య ఫోన్ చేస్తే, శ్రీ సార్ “పెళ్లి సజావుగా జరగాలని స్వామి ధునిలో నిన్న సాయంత్రం 4 గంటలకు టెంకాయ సమర్పించాను. ముహూర్త సమయంలో స్వామి పటాల దగ్గర ప్రార్థించాను” అని చెప్పారు. ఆ విషయం విని ఆమె అన్నయ్యకు **సార్ కి ఎంత ప్రేమ అని, ఉహించని రీతి సద్గురువు సమస్యలను ఎలా తొలగిస్తారు, భగవంతుని ఎలా ప్రార్థించాలో అనేది కూడా తెలిసింది.**

హైమవతికి ఒక పాప, ఒక బాబు. పాప పుట్టే దాకా ఆమె ప్రతిరోజూ పారాయణ, ప్రదక్షిణలు చేసేది. తరువాత బద్ధకంతో ఆమె అవి చేసేది కాదు. ఆమెకు పాప పుట్టిన తర్వాత సంవత్సరానికి మరలా గర్భం

ధరించింది. బాబు పుట్టే సరికి ఆమె 106 కేజీలు ఉన్నది. గొలగమూడికి వెళ్లినప్పుడు సార్ ఆమెను చూసి “నెత్తి మీద శని కూర్చొని ఉన్నాడు. పారాయణ, ప్రదక్షిణలు చేసి స్వామిని మెప్పించాలి” అని చెప్పి శ్రీ గురుచరిత్ర, శ్రీ సాయి లీలామృతం, అవధూత లీల గ్రంధాలు ఇచ్చారు. అంతేగాకుండా ఆమెను నూనె తినవద్దని చెప్పారు. ఆమె సార్ చెప్పినట్లు పాటిస్తే ఒక సంవత్సరంలో ఆమె106 కేజీల నుండి 59 కేజీలకు వచ్చింది. ఆమె ఇంట్లో వాళ్ళు జాతకం చూపిస్తే అప్పుడు ఆమెకు ఏలినాటి శని నడుస్తోంది అని చెప్పారు. సార్ కి ఆమెను చూడంగానే ఏలినాటి శని విషయం ఎలా తెలిసింది? తరువాత సార్ దగ్గరకు వచ్చినప్పుడు సార్ అప్పటిదాకా ఆమె చేస్తున్న పారాయణ, ప్రదక్షిణలకు సంతసించి “స్వామే నిన్ను కరెక్ట్ (సెట్ రైట్) చేయటానికి ఏలినాటి శనిని నీ నెత్తి మీద పెట్టాడు” అని అన్నారు. చాలా చిత్రంగా ఆమె106 కేజీలు ఉన్నప్పుడు ఏనాడూ బి.పి. లేదు. డాక్టర్ కూడా చాలా ఆశ్చర్యపోయేది.


హైమవతి సార్ కి రెగ్యులర్ గా ఫోన్ చేసేది. ఒకసారి ఆమె ఫోన్ చేసినప్పుడు సార్ ఒక విషయం చెప్పి దీనిని మీ ఆయనకు చెప్పు, దానిని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వ్రాసుకో అన్నారు. ఆమె 'సార్! పెన్ తెచ్చుకుంటాను. ప్లీజ్ సార్' అంటే సార్ "సరే! తెచ్చుకో" అన్నారు. ఆమెకు ఇంట్లో పెన్ కనపడక చాక్ పీస్ తెచ్చి చెప్పండి సార్ అంటూ భూమి మీద వ్రాస్తున్నది. సార్ "భూమి మీద వ్రాసుకో" అన్నారు. **సార్ మనకు కనబడే మామూలు మనిషి కాదు ఆయన అంతటా ఉన్న పరబ్రహ్మమే! లేకపోతే హైదరాబాద్ లో ఇంట్లో చేస్తున్న పని గొలగమూడిలో ఉన్న సార్ కి ఎలా తెలుస్తోంది?**


శివరత్నం (శివన్న) పిన్ని కూతురు సునీత. నెల్లూరులో 2004 నుండి 2007లో డిగ్రీ చేస్తున్న సమయంలో శివన్న గొలగమూడిలో ఉండటం వల్ల సునీత నెలకొకసారి గొలగమూడి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటూ ఉండేది. అప్పుడు శ్రీ సుబ్బరామయ్య సార్ ఆమెతో "నువ్వు ప్రతి వారం స్వామి దర్శనానికి రావాలి. నీవు రావడానికి ఆరు రూపాయలు, పోవడానికి ఆరు రూపాయలు, ఒక మూడు రూపాయలతో స్వామికి అరటి పండ్లు కానీ ఏదైనా స్వామి కోసం సమర్పించు. మొత్తం 15 రూపాయలతో స్వామి దర్శనానికి రా" అని చెప్పారు. ఆమె అలానే చేసేది. డిగ్రీలో వచ్చిన సమ్మర్ హాలిడేస్ లో సునీత గొలగమూడిలో సాయి మాస్టర్ నిలయంలో ఉన్నది. సునీత ఆశ్రమంలో ఏదైనా పని ఉంటే ఆ పని చేస్తూ ఉండేది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధునిస్వామి


ఒకరోజు సునీతతో సార్ "నీ కష్టార్జితం ఎక్కడికి పోదు" అని అన్నారు. 2007లో డిగ్రీ అయిన తర్వాత ఐదు నెలలు సునీతకు “సాయి మాస్టర్ నిలయం” ఆశ్రమంలో ఉండగలిగే అవకాశం కలిగింది. ఒకసారి సార్ DKW కాలేజ్ లో జాబ్ ఓపెనింగ్స్ ఉన్నాయని చెప్పారు. అక్కడ సునీత ఒకటిన్నర సంవత్సరం ఉద్యోగం చేసింది. ఉద్యోగం చేస్తూ సునీత సార్ దగ్గరికి వస్తూ ఉండేది. సార్ ఆమెతో B.Ed చేయమని చెప్పారు. ఒకరోజు సార్ ఆమెతో "నీ పనులు నీవే చేసుకోవాలి. హైదరాబాద్ వెళ్లి రావాలన్నా నీవొక్కదానివే వెళ్ళి రావాలి" అని అన్నారు. అలానే సునీత B.Edలో చేరింది. తర్వాత హాస్టల్ లో ఉండాల్సి వచ్చింది. హాస్టల్ ఫీజు సునీత మొదటి రెండు నెలలు కట్టిన తర్వాత, ఆర్థిక స్తోమత లేకుంటే హాస్టల్ ఫీజు సార్ కట్టారు. ఆ సమయంలో సునీత నూనె లేకుండా ఆహారం తింటున్నది. హాస్టల్ లో ప్రత్యేకంగా నూనె లేకుండా చేయడం అంటే చాలా కష్టం అందువల్ల సునీత ఈ విషయం సార్ కి చెప్పింది. సార్ "హాస్టల్ లో నూనె లేకుండా వండమను వాళ్ళు వండుతారు" అని చెప్పారు. అదేమి చిత్రమో సార్ చెప్పిన మాట చెప్తే జాగ్రత్తగా హాస్టల్ వాళ్లు వంటలలో నూనె


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

లేకుండా సునీతకు తీసి ప్రక్కన పెట్టిన తర్వాత మిగిలిన వాళ్లకి ఆయిల్ వేసి వండేవాళ్ళు. వారు అంత జాగ్రత్తగా వంట చేయడం అనేది సార్ యొక్క కృప. ఇట్టి చిత్రమైన అనుభవాలతో మనం నియమపాలన చేయదలిస్తే "విశ్వ ప్రేరణాధికారి"గా దానిని సుగమం చేస్తారని, **స్వామి, సార్ సన్నిధిలో వెచ్చించిన కష్టార్జితం కానీ, సమయం కానీ మన జీవనోపాధికి, మనకు శ్రీ రామ రక్ష అని గుర్తింప చేశారు.**

సునీత ఒకసారి నెల్లూరు నుండి గొలగమూడికి వస్తూ ఆటోలో ఎక్కింది. సునీత ఒక్కతే ఉంది. ఆమె నాంపల్లి బాబా పుస్తకాన్ని చదువుకుంటూ ఉన్నది. మధ్య దారిలో సునీతకు భయమేసి ఆటో దిగి పోదామనుకున్నా కానీ దిగలేదు. **గొలగమూడి వచ్చిన తర్వాత సునీత చెప్పకుండానే సార్ "ఆటో దిగుదామనుకుంటే దిగకుండా ఏం చేశావు, అయినా ఎందుకంత భయపడ్డావు" అని సునీతతో అన్నారు.** అంటే సునీత నెల్లూరులో బయలుదేరి గొలగమూడి వచ్చేదాకా ఆమె మనసులో వచ్చిన ఆలోచనలు కూడా సార్ కి తెలుసు అని నిరూపణ అవుతోంది. అమ్మగారు (సార్ ధర్మ పత్ని) జరిగిన విషయం తెలుసుకొని "ఈ కాలంలో పిల్లలు సరిగా ఉండటం లేదు. అందువల్ల నువ్వు ఒక్కదానివే ప్రయాణం చెయ్యకు!

ఎవరైనా ఉంటేనే ప్రయాణం చెయ్యి" అని చెప్పారు. అమ్మగారు, సార్ ఎంతో ప్రేమతో ముఖ్యమైన సలహాలు ఇచ్చేవారు. **సర్వజ్ఞులు అయిన శ్రీ సార్ ముందే తగిన సూచనలు, ధైర్యం ఇవ్వటమే కాక, సర్వవ్యాపిగా నిరంతరం మనతోనే ఉన్నారు** అని ఈ అనుభవం తెలుపుతోంది.

ఒకసారి సునీత ఫ్రెండ్ షాపింగ్ చేద్దాము అని సునీతను రమ్మంది. సునీత 'గొలగమూడి వెళ్ళాలి, రాలేను' అని గొలగమూడి వచ్చేసింది. సార్ సత్సంగంలో సునీత ఏమీ చెప్పకుండానే **"కొంతమంది షాపింగ్ చేయమని అడుగుతారు. వెళ్తే మనను మంచి వాళ్ళు అంటారు. లేకపోతే మనం చెడ్డవాళ్ళము అంటారు. కానీ షాపింగ్ లో టైం వేస్ట్ చేయకుండా స్వామి దగ్గరికి వస్తే అది చాలా పుణ్యం. అలా ఉండాలి"** అని చెప్పటం వల్ల సునీతకు సార్ కి అన్ని విషయాలు తెలుస్తాయి అనే భావన దృఢమైంది. **సర్వజ్ఞులైన శ్రీ సార్ మన ప్రతి పనిని చూస్తూ మన బుద్ధిని సన్మార్గంలో ప్రేరేపించి నడిపించే దైవ స్వరూపులు, సర్వ సమర్థులు!**


సునీత తమ్ముడు అమర్ కు చిన్నప్పటి నుంచి కూడా అనవసరంగా కోపం వచ్చేది. ఆ సమయంలో అతని చేతిలో ఏది ఉంటే దాన్ని విసిరివేయడం పగలగొట్టడం చేసేవాడు. అలాంటి సందర్భాలలో ఫిట్స్ కూడా వచ్చేవి. ఒకసారి గొలగమూడికి వచ్చినప్పుడు సార్ సత్సంగంలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఉన్నారు. సత్సంగం అయిన తర్వాత అమర్ కి అలానే కోపం వచ్చి, తరువాత ఫిట్స్ వచ్చి పడిపోయాడు. సార్ అతన్ని చూసి వెంకయ్యస్వామి దగ్గరికి వెళ్ళి ఒక అరగంట ఉండమని చెప్పారు. వారు అలానే చేశారు. అంతే అప్పటినుంచి అమర్ కి ఆ విపరీతమైన కోపం పోయింది. అంతేగాకుండా అతనికి fits కూడా మరెన్నడూ రాలేదు.

సాయి సుబ్రహ్మణ్యంకు ఒక రోజు ఉదయం సార్ బిస్కెట్ ఇస్తే అది అతను తినకుండా చేతిలో ఉంచుకొని సార్ లోనికి వెళ్ళిపోయాక కాకబలికి బయటపెట్టాడు. ఆ రోజు సాయంత్రం సార్ మరల బిస్కెట్ ఇస్తూ **"ఇది కాకబలికి కాదు, నీకు!"** అనటం ద్వారా నువ్వు ఇంతకు ముందు పెట్టింది నాకు తెలుసు అని చెప్పడమే కాక సద్గురువు మనపై ఎంతటి శ్రద్ధ వహిస్తారో తెలిసింది.

ఒకరోజు పాకలపాటి గురువుగారి చరిత్ర విశేషాలను చినబాబు గారు చెప్పిన క్యాసెట్ విని సాయి సుబ్రహ్మణ్యంను శ్రీ సార్ వ్రాయమన్నారు. కొద్ది రోజుల తరువాత వ్రాయటం అయిపోయింది అని సాయి సార్ తో చెపితే "అయిపోయిందా?" అని ప్రశ్నార్థకంగా అడిగారు. అప్పుడు



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తస్వామి

సంశయం కల్గి సాయి వెళ్లి మరల చూసుకుంటే ఇంకా పూర్తి కాలేదని తెలిసి, పూర్తి చేయాల్సిన పని చేసి సార్ దగ్గరకు వెళ్లి ఇప్పుడు పూర్తి అయింది సార్ అని చెప్పాడు. అప్పుడు సార్ "రైట్" అని చెప్పి అవి తీసుకున్నారు. ఈ విషయం ఎంతో చిన్నదిగా ఉన్నా సార్ కి అన్ని విషయాలు తెలుస్తాయి అన్నది సాయి సుబ్రహ్మణ్యం కు అప్పుడే మొదటిగా ఎరుక కలిగింది (కలిగించారు). అక్కడ చరిత్ర విశేషాలు పూర్తిగా వ్రాశారో లేదో అనేది కూడా తెలుస్తుందని చెప్పడమే కాకుండా సాయి చేత మిగిలిపోయిన చరిత్ర విశేషాలు కూడా వ్రాయించారు. ఈ అనుభవంతో సార్ సర్వజ్ఞతను తెలియపరుస్తూ సాయికి అసత్య దోషం అంటకుండా కాపాడారు.


విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ రవికుమార్ గారి స్నేహితుడు నాగదత్త శ్రీనివాస్. రవికుమార్ గారి సలహా మీద గొలగమూడికి వచ్చి శ్రీ వెంకయ్య స్వామి దర్శనం చేసుకుని 'శ్రీ సుబ్బరామయ్య సార్ తో మాట్లాడే అవకాశం కల్పించమని' స్వామికి విన్నవించుకున్నాడు. నాగదత్త శ్రీనివాస్ సార్ దగ్గరికి వెళ్ళినప్పుడు సార్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అతనితో ఐదు గంటల సేపు మాట్లాడారు. ఇదంతా కూడా వెంకయ్య స్వామికి విన్నవించుకోవటం వలన జరిగింది అని నమ్ముతాడు.

6 ఫిబ్రవరి 2010 న శేషుకృష్ణ (చెన్నై) 'గత ఒక సంవత్సరం నుండి ప్రతి శని, ఆదివారాలు చెన్నై నుండి గొలగమూడి వెళుతున్నాము కదా, ఈ ఒక్క శనివారం ఇక్కడే ఉందాంలే' అని బద్ధకించినాడు. ఆ రోజు రాత్రి శేషుకృష్ణ కలలో సార్ కనబడి "నువ్వు రా! మనకి ఇక్కడ పని ఉంది" అని చెప్పారు. శేషుకృష్ణ మనసులోని ఆలోచనకి రెస్పాన్స్ ఇచ్చారు సర్వవ్యాపి, సర్వజ్ఞులు, సమర్ధ సద్గురువు అయిన శ్రీ సార్.


2012 జనవరి రెండో వారంలో అఖండ దీపంలోకి నూనె అయిపో వచ్చింది. అమ్మగారు పాబోలు వెంకటేశ్వర్లుని వెంకట సుబ్బయ్య అంగడి నుండి నూనె డబ్బా తీసుకురమ్మని చెప్పారు. వెంకట సుబ్బయ్య 'సంక్రాంతికి అన్ని సామాన్లు తీసుకు వచ్చాము. ఒక వారం పడుతుంది' అని అన్నారు. పాబోలు వెంకటేశ్వర్లు నెల్లూరు వెళ్తానని అమ్మగారితో అన్నాడు. నిద్ర పోతున్నట్లున్న సార్ 'ఆ నూనె డబ్బాలు బోర్లా పెట్టి వచ్చిన నూనెను ఉపయోగించండి. బుధవారంకి తీసుకు వస్తాడులే" అని అన్నారు. డబ్బాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

బోర్లా పెడితే అరకిలో నూనె వచ్చింది. బుధవారం కల్లా వెంకటసుబ్బయ్య నూనె డబ్బా తీసుకువచ్చి పెట్టాడు. శ్రీసాయిమాస్టర్ నిలయం లో అన్ని వ్యవహారాలూ సంపూర్ణశరణాగతి చెందిన శ్రీ సార్ ఎలా నిర్వహిస్తున్నారో ఈ అనుభవం తెలుపుతుంది.

హైదరాబాదులో ప్రింట్ అయిన ఆరతి పుస్తకాలు నెల్లూరు వచ్చి ఉన్నాయి. నెల్లూరు నుండి గొలగమూడికి పుస్తకాలు తీసుకురమ్మని ఆటోడ్రైవర్ కోదండంకి పాబోలు వెంకటేశ్వర్లు డబ్బులు ఇచ్చాడు. కొన్ని రోజులైనా కోదండం పుస్తకాలు తీసుకురాలేదు. సార్ కి చెప్పి నెల్లూరుకి వెళ్ళి తీసుకు వద్దామని అడిగితే సార్ "ఏం పర్లేదు. ఎల్లుండి తీసుకు వస్తాడు" అని అన్నారు. ఆటోడ్రైవర్ కోదండం రెండు రోజుల తర్వాత తనంత తానే పుస్తకాలు తీసుకువచ్చాడు. **సర్వ ప్రేరణాధికారి, సర్వ సమర్థులు శ్రీ సార్!**


కొమ్మిశెట్టి శ్రీనివాసరావు గారు శ్రీ భరద్వాజ మాస్టర్ గారి మాటల్లో సుబ్బరామయ్య గారి గురించి విన్నారు. శ్రీనివాసులు గారికి తనను భరద్వాజ మాస్టర్ గారు సుబ్బరామయ్య సార్ చేతికి పట్టించారు అని ఆయనకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధుర్గాస్వామి

అనిపించేది. ఆ విషయం శ్రీనివాసులు గారు సుబ్బరామయ్య సార్ కి చెపితే ఆయన నవ్వారు. సుబ్బరామయ్య గారు ధర్మం ఎంత నిక్కచ్చిగా పాటించేవారు అంటే స్వామి ఆజ్ఞ ప్రకారం వాలంటరీ రిటైర్మెంట్ నవంబర్ నెలలో తీసుకున్నా టెన్త్ క్లాస్ పిల్లలకి ఆ సంవత్సరం సిలబస్ పూర్తి చేయటానికి నవంబర్ నుంచి మార్చి దాకా స్కూల్ కి వెళ్లి జీతం తీసుకోకుండా పాఠాలు చెప్పారు. ఆ సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో అంతకు ముందు ఎప్పుడూ లేనంతగా విద్యార్థులు ఎక్కువ మార్కులు తెచ్చుకున్నారు. **అంతా స్వామి కృపగా సుబ్బరామయ్య సార్ చెప్పేవారు.**

ఒకసారి ఇంట్లో శ్రీనివాసులు గారు తన భార్యతో గొడవ పడి మధ్యాహ్నంకు గొలగమూడి వచ్చి నేరుగా సాయి మాస్టర్ నిలయంలో కూర్చుని ఉన్నారు. సుబ్బరామయ్య సార్ కుమారుడు శేషయ్య వచ్చి శ్రీనివాసులు గారిని 'నాన్న పిలుస్తున్నారని' చెప్పి తీసుకు వెళ్లారు. శ్రీనివాస్ గారు వెళ్ళగానే సార్ "శీనయ్యా! వచ్చావా, రా!" అంటూ పెద్ద జామకాయ కోసి ముక్కలు చేసి శ్రీనివాస్ గారికి పెట్టారు. చాలా మాటలు కూడా చెప్పారు ఆ మాటలతో శ్రీనివాస్ గారి మనసు శాంతించింది. అంతకు



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తస్వామి

ముందు ఎక్కడికైనా వెళ్ళిపోదాం లేదా ఆత్మహత్య చేసుకుందామనుకున్న ఆలోచనలు పోయాయి. అప్పుడు శ్రీనివాస్ గారికి సుబ్బరామయ్య సార్ కి తన మనస్సులోని ఆలోచనలు అన్నీ తెలుసు అని అనిపించింది. సాయంత్రం సత్సంగం అయిన తర్వాత శ్రీనివాస్ గారితో సుబ్బరామయ్య సార్ "పూర్వజన్మలో నీ తల్లి ఇప్పుడు నీ భార్యగా వచ్చింది. ఆ జన్మలో నీ వల్ల చాలా ఇబ్బందులు పడ్డారు. అందువలన ఈ జన్మలో నిన్ను సాధిస్తోంది" అని చెప్పారు. శ్రీనివాస్ గారు అప్పుడు తల్లి ఇప్పుడు భార్య? అదేమిటి సార్ అని అడిగారు. సార్ "జన్మ జన్మకి బంధాలు ఒకలాగానే ఉండాలని లేదు" అని చెప్పారు. త్రికాలజ్ఞులు శ్రీ సార్ !


కొన్ని రోజులకు ఉచ్చూరు వాస్తవ్యులైన తెలిసిన వారు శ్రీనివాస్ గారి ఇంటికి వచ్చి 'నిన్ను సుబ్బరామయ్య సార్ రమ్మన్నారు' అని చెప్పి వెళ్లారు. శ్రీనివాస్ గారు వెంటనే గొలగమూడి సుబ్బరామయ్య సార్ దగ్గరకి వెళ్ళారు. అది చలికాలం అవటం వలన సార్ అప్పుడు నాలుగు షర్ట్లు వేసుకొని ఆయాసంతో ఉన్నారు. ఎందుకు ఈ ఆయాసం సార్ అని అడిగితే స్వామి చెప్పింది చేయలేదు అందువలన స్వామి పెట్టారు అని సార్ చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అప్పుడు శ్రీనివాస్ గారికి ఆ ఆయాసం రావటం కూడా స్వామి ప్రసాదంగా తీసుకుంటున్నారు అని అనిపించింది. శ్రీనివాస్ గారిని చూసి సుబ్బరామయ్య సార్ "మీ అబ్బాయి ఎలా ఉన్నాడు? ఇంట్లో విషయాలు ఎలా ఉన్నాయి?" అని ప్రేమగా అడిగారు. 'మా అబ్బాయి వలన నేను ఇబ్బందులు పడ్డాను' ఆ విషయం తెలిసే సార్ అడిగారు అని శ్రీనివాస్ గారు గ్రహించారు.

ఒకసారి శ్రీనివాస్ గారిని కుటుంబంతో సహా గొలగమూడికి వచ్చి ఉండమని చెప్పారు. అప్పుడు ఆయన రావటానికి జాప్యం చేశారు. వారు తమ ఇంట్లో ఉన్నారు. దాచుకున్న బంగారం పోయింది. శ్రీనివాస్ గారు తరువాత సార్ తో 'మీరు చెప్పినట్లు చేసినట్లయితే ఇబ్బందులు ఏమీ ఉండేవి కాదు' అని చెప్పి వాపోయారు.

పొత్తూరి వెంకటేశ్వరరావు (హైదరాబాద్ వాస్తవ్యులు) తన పిల్లవాడు పుట్టినప్పుడు పేరు పెట్టే విషయమై సార్ కి పేర్ల గురించి ఎక్కువ తెలియదు కదా అని సార్ యొక్క సలహాను అడగలేదు. సార్ అతనితో "మీ పిల్లవాడికి వెంకట అని పెట్టి ఆ తర్వాత ఏ పేరైనా పెట్టుకో" అన్నారు. వెంకటేశ్వర రావు

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఇంటి ఆచారం ప్రకారం (ఇలవేల్పు) 'వెంకట' తో ప్రారంభం అవ్వాలి. సార్ కి ఆ విషయం తెలుసనీ వెంకటేశ్వర రావుకి తర్వాత అర్ధమైంది !

## సర్వ సమర్ధుడు


శివరత్నం తన ఊరిలోని పొలంలో మోటారు పని చేయిస్తుంటే అనుకోకుండా రెండు కరెంటు వైర్లు రాసుకుని చుట్టుపక్కల ఎలక్ట్రిక్ మోటార్లు అన్నీ కాలిపోయాయి. ఆయా పొలాల యజమానులందరూ శివరత్నం వలననే మోటర్లు కాలిపోయాయని శివరత్నాన్ని వారి మోటార్ ల ధర చెల్లించమని గట్టి వత్తిడి చేసారు. శివరత్నంకు దారిలేక ఆ గ్రామస్తులతో 'నేను ప్రతి శనివారం గొలగమూడి వెళ్ళి వస్తాను. ఈ రోజు శనివారం కాబట్టి గొలగమూడి వెళ్ళి వచ్చిన తర్వాత సోమవారం నాడు మాట్లాడుకుందాము" అని చెప్పి గొలగమూడికి వెళ్ళి సార్ తో విన్నవించుకున్నాడు. సార్ "శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధికి వెళ్లి అగ్ని గుండంలో కొబ్బరికాయ వేసి నిశ్చింతగా మీ వూరు వెళ్ళమన్నారు". అలానే చేసి శివరత్నం తన ఊరికి వెళ్ళగా, ఇదివరకు ఏమీ జరగనట్లు ఆ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

విషయమై ఎవరూ ఏ ప్రస్తావనా తీసుకు రాలేదు! రెండు రోజుల ముందు పోలీసుల వరకు వెళ్ళిన తతంగం ఇప్పుడు ఇలా సద్దుమణిగేటట్లు చేయటం ఆ సర్వసమర్థునికే చెల్లింది.

ఒకసారి గొలగమూడి సత్సంగంలో మరల, మరల అన్యాయం జరుగుతుంటే చూస్తూ వూరుకున్నందుకు భీష్ముడంతటి వారికే చెల్లదని చెప్పారు. ఆ వారం చివరిలో శివరత్నం ప్రయాణిస్తున్న బస్సులో ఒక త్రాగిన వ్యక్తి తన భార్యతోనే ఎంతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. అందరూ చూస్తున్నారు గాని ఏమీ పట్టించుకోలేదు. శివరత్నంకు ఏ (సార్) ప్రేరణ వల్లనో ఎదిరించే సరికి అందరూ తోడు నిలిచారు. అతను శివరత్నంను ఊరిలో ఎలా ఉంటావో చూస్తానని బెదిరించాడు. శివరత్నం సార్ కు చెబితే సార్ అభయం ఇచ్చారు. తరువాత ఎట్టి ఇబ్బందీ కలుగలేదు.


శివరత్నం అక్క కొడుకుని ఒక విషయమై అతను చదువుతున్న కాలేజీ ప్రిన్సిపాల్ అరిచాడు. ఆ పిల్లవాడు ఆ బాధను తట్టుకోలేక ఎవరికీ చెప్పక ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. రెండు రోజులు చూసి శివరత్నం బావ శివరత్నంకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. శివరత్నం తన బావతో తాను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


గొలగమూడిలో ఉన్నానని చెప్పి, తన బావని గొలగమూడి రమ్మని చెప్పాడు. ఆయన వచ్చిన తర్వాత ఆ విషయం సుబ్బరామయ్య సార్ కి చెప్పాడు. సార్ ఒక నిమిషం మౌనంగా ఉండి తర్వాత శివరత్నం బావతో **"మీరు మీ పిల్లవాడి గురించి వెతకటం ఆపేసి వెంకయ్య స్వామి దగ్గర 108 ప్రదక్షిణలు చేసి ఇంటికి వెళ్ళండి"** అని చెప్పారు. శివరత్నం బావకు అంతకు కొద్ది రోజుల ముందరే చికెన్ గునియా వచ్చింది. అందువలన ఆయనకు ఒళ్ళు నొప్పులు విపరీతంగా ఉండటంతో ప్రదక్షిణలు చేయాలంటే భయపడ్డాడు. కానీ స్వామి దర్శనం అయిన తర్వాత ఆయన మనస్సు ఏమి మారిందో కానీ **ఒళ్లు నొప్పులతోనే ఏడుస్తూ 108 ప్రదక్షిణలు చేశాడు**. ప్రదక్షిణలు చేసిన తర్వాత వాళ్ల ఊరుకి వెళ్ళాడు. ఇంటిలోకి అడుగు పెట్టగానే వాళ్ళ అబ్బాయి తిరుపతి నుంచి ఫోన్ చేసి "నాన్నా! నేను తిరుపతిలో ఉన్నాను. మా కాలేజీ ప్రిన్సిపాల్ అరిచారని నేను చనిపోదామనుకున్నాను. కానీ నాకు మనసు మారింది. నేను ఇంటికి వచ్చేస్తాను" అని చెప్పాడు. ఇది కేవలం సుబ్బరామయ్య సార్ కృప. సార్ కి అన్ని విషయాలు తెలుసు. అంతేగాక ఆ పిల్లవాడి మనస్సు మార్చి ఇంటికి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

ఫోన్ చేయించి ఇంటికి తీసుకు వచ్చారు. **సార్ సర్వ సమర్ధుడు, సర్వ ప్రేరణాధికారి!**

చిత్తరంజన్ గారు హైదరాబాద్ లో నాంపల్లిబాబా గారి దర్శనం చేసుకుంటూ ఉండేవారు. తన స్నేహితుడు రామకృష్ణ ద్వారా గొలగమూడిలో శ్రీ వెంకయ్యస్వామి, శ్రీ సార్ దర్శనం చేసుకున్నారు. సార్ వ్రాసిన గ్రంధాలు తీసుకుని చదువుకుంటుండే వారు. సార్ సమాధి అయిన తర్వాత సార్ లీలలు గల "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" అనే గ్రంధాన్ని నాంపల్లిబాబా సమాధి పూజారి అప్పారావు గారు ఇచ్చారు. ఒకరోజు హైదరాబాద్ నుండి ఇండోర్ కు ఇండిగో flight లో వెళుతూ ఆయన మనస్సులో తన ప్రక్కనున్న సీట్ లో ఎవరూ కూర్చోకూడదు. సాయిబాబాను ఆ సీట్లో కూర్చో పెడతాను అనుకున్నారు. మనస్సులో అనుకున్నట్టే వారి ప్రక్కనున్న సీట్ లో ఎవరూ కూర్చోలేదు. ఆ ప్రయాణంలో "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" గ్రంథం పారాయణ చేశారు. కొన్ని రోజులకు సార్ ఇప్పుడు లేరు కదా అనుకుంటే, ఆనాటి రాత్రి వారి కలలో "ఒక ఇంటి మధ్య సార్ ఇటుక రంగు షర్టు, గళ్ళ లుంగీ, గడ్డంతో కూర్చుని ఉన్నారు. సార్

ముఖం pleasing గా ఉంది". తర్వాత రోజు నుండి చిత్తరంజన్ మనస్సు ప్రశాంతంగా ఉంది.

వేణుగోపాల్ గారు శ్రీ సార్ ఆశీస్సులు తీసుకుని ఎల్ టి సి మీద డార్జిలింగ్ కి కుటుంబంతో సహా వెళ్లారు. డార్జిలింగ్లో అప్పటిదాకా వర్షం, మబ్బు పట్టి ఉన్న వాతావరణం వీరు వెళ్ళేసరికి పూర్తిగా మారిపోయింది. వేణుగోపాల్ గారు ఉన్నంతకాలం అక్కడ వాతావరణం ఎండగా ఉండి బయట తిరగటానికి అనుకూలంగా మారింది. వేణుగోపాల్ గారు డార్జిలింగ్ నుండి వెనక్కి వచ్చిన తర్వాత అంతకు ముందు ఎట్లా వర్షం ఉన్నదో అలాంటి వాతావరణం వచ్చేసింది. **సద్గురు ఆశీస్సులతో చేసిన యాత్రలు సఫలమవుతాయి** అని తెలుస్తోంది.


రవికుమార్ గారు తమ వివాహం విషయం చెప్పినప్పుడు సార్ ముఖములో సుముఖత వ్యక్తం కాలేదు. కారణము అడగలేదు. ఆయన పెళ్లి రోజు తోటి లెక్చరర్లు, ప్రొఫెసర్లు ప్రయాణం చేస్తున్న వ్యాన్ గొలగమూడి అడ్డరోడ్డు దగ్గర ఆక్సిడెంట్ అయ్యి తుక్కు తుక్కు అయ్యింది, అయినా కూడా వారికి ఏ మాత్రం దెబ్బలు తగలకుండా ఉండటం సార్ కృపే అని ఆయన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మస్వామి

నమ్మకం. సార్ సూచన మనకు అవగతం కాకున్నా వారి దయతో మనను సదా కాపాడుతూనే ఉంటారు అన్న దానికి మచ్చుతునక.

**సర్వ హృదయాంతర్వర్తి**

శ్రీ సార్ లెటర్లు ఎంతోమంది భక్తుల స్వల్ప మనోభావాలకు కూడా సమాధానాలుగా నిలిచేవి. ఒకసారి సాయిశివకి భగవంతుడు, మహనీయుల స్వప్న దర్శనాలు అవుతున్నా భౌతిక దర్శనం ప్రసాదించలేదే అనుకుంటుంటే మరురోజే శ్రీ సార్ లెటర్లో **"మహనీయుల స్వప్న దర్శనం భౌతిక దర్శనంతో సమానం! వేరు కాదు"** అని వ్రాసారు.


**శ్రీ సార్ ఎంతో casualగా మాములుగా ఇచ్చిన సలహాలే భవిష్యత్తును సూచించేవిగా, వారికి సంబంధించిన హెచ్చరికలు సూచనలుగా ఉండేవి.** ఒకసారి సాయిశివ కుంగ్-ఫూ నేర్చుకుంటే బాల్యం నుండి ఉన్న కృత్రిమ బిగింపులు తొలగుతాయని మాస్టర్ వ్రాసిన దాని గురించి సార్ ను అడిగితే **"కుంగ్-ఫూ నేర్చుకుంటే నేర్చుకున్నావు కానీ, నలుగురులోకి వెళితే భ్రష్టుడవవుతావు"** అని సార్ హెచ్చరించారు. తరువాత దానికి ప్రత్యామ్నాయంగా ఆసనాలు సార్ సూచించారు. సాయిశివ ఒకసారి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సెలవులకు ముందు గొలగమూడి దర్శించి తిరిగి వెళ్ళే ముందర సార్ కు వెళ్లి వస్తానని చెపుతున్నప్పుడు సార్ అతని చేతులు పట్టుకొని మరీ **"నలుగుర్లోకి వెళ్ళకు స్వామి"** అని హెచ్చరించారు. చుట్టాలే కదా అని **సెలవులకు ఏదో ఫంక్షన్ కు వెళ్లి** వారం పది రోజులు అక్కడ గడిపితే అనారోగ్యం పాలై కొన్నాళ్ళు సాయిశివ **బెడ్-రిడెన్ అవ్వాల్సి వచ్చింది**. ఆ తరుణంలో సాయిశివ అడుగకనే శ్రీ సార్ **"ఏమీ బెంబేలు పడవద్దు. కొండంతను గోరంతలో అనుభవింప చేసి రక్షిస్తారు"** అని లెటర్లో స్పెషల్ నోట్ క్రింద వ్రాసారు. సార్ లాంటి సద్గురుని ద్వారా వచ్చే సూచనలు ఎంతటి మహత్తరమైనవో కొంతైనా అర్థమైంది అని సాయిశివ అంటాడు.


సాయి సుబ్రహ్మణ్యం ఒకసారి మద్రాసులో fashion డ్రస్సులు వేసుకొని వెడుతున్న ఆడవాళ్ళను చూచి మనస్సులో 'భూతాలు కనబడ్డాయి' అని అనుకున్నాడు. ఆ తరువాత కొద్ది సమయానికి సార్ కు ఫోన్ చేయగానే అతనేమీ మాట్లాడక ముందరే "ఏం స్వామీ! భూతాలు కనబడ్డాయా?" అని అన్నారు. **మన తోడుగా వుండి ప్రతీ ఆలోచనను**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

**గుర్తిస్తున్న సర్వసాక్షే శ్రీ సార్** అన్న అనుభవాలు గుర్తుంచుకోమని అందరినీ హెచ్చరిస్తున్నారు.

ఒకసారి శేషకృష్ణ వాళ్ళ అమ్మగారు, అక్క గొలగమూడిలో ఉన్నారు. సార్ వారి దగ్గరకు వచ్చి "అమ్మా! సాయి మాస్టర్ నిలయం పైన అంతా కూడా చాలా దుమ్ము, ధూళిగా ఉంది. అది శుభ్రం చేసి పెడతారా! **నేను నా అనే వాళ్ళకు మాత్రమే చెపుతాను**" అని చెప్పారు. అప్పుడు శేష అమ్మగారు, అతని అక్క 'సార్! మీరు చెప్పింది మేము చేస్తాము' అని చెప్పి మొదటి అంతస్తులో ఉన్న రూమ్ ని శుభ్రం చేసారు. ముఖ్యంగా పని చేయటం కన్నా కూడా సార్ అన్న మాట **"నా అనే వాళ్ళకే చెప్తాను"** అనేది వారి మనసు ను కదిలించి వేసింది, అలానే నిలిచిపోయింది.

**సర్వ జీవ స్వరూపాయ నమః**


ఒకరోజు సార్ పెరట్లో నాగుపామును అక్కడ ఉన్న భక్తులకు చూపుతూ ఇక్కడ ఒకరు ఉన్నారు అని చెప్పి పాముతో "నువ్విక్కడ ఉంటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

భయపడతారు” అని అనగానే ఆ పాము బయటకు వెళ్లి కనపడకుండా పోయింది. **శ్రీ సార్ సర్వ జీవ స్వరూపులు, సర్వ ప్రేరణాధికారి.**

వేణుగారు గొలగమూడిలో ఇల్లు కట్టిన కొత్తలో దేవుని గదిలో కూర్చొని పుస్తకం చదువుకుంటున్నారు. శ్రీ సార్ ఉత్తరం ప్రక్క ఉన్న కిటికీ లోంచి చూస్తూ “ఎవరు వచ్చారో చూడు!” అని అన్నారు. వేణు గారు చూచి ‘పాము సార్ ‘ అని అరిస్తే అది ఏమీ చేయదని శ్రీ సార్ చెప్పారు. కొంతసేపటికి ఆ పాము బయటకు వచ్చి సార్ వాళ్ళ ఇంటి ముందర ఉన్న కస్తూరి చెట్టు మీదకి పాకి వెళ్ళింది. వేణు గోపాల్ గారు సార్ తో ఆ పాము చెట్టు మీదకు వెళ్ళింది, దాన్ని పంపించేద్దాం అని అంటుంటే సార్ ఆయనతో ఎక్కడ ఉంది అని అన్నారు. వేణు గోపాల్ గారు చూస్తే అక్కడ ఆ పాము లేదు.


ఒకసారి సార్ ఇంటి పెరట్లో ఒక బండ క్రింద పాము ఉంది. సాయి మాస్టర్ నిలయంలో పని చేస్తున్న బేలుదారు సుబ్బారావుని పిలిచి ఆ బండ క్రింద ఒక జంతువు ఉంది తీయి అని చెపితే బేలుదారు బండ క్రింద


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

పామును చూసి భయపడుతుంటే అది ఏమి చేయదు అని చెప్పారు. ఆ పాము మెల్లగా వెళ్ళిపోయింది.


మరోసారి సాయిసుబ్రహ్మణ్యం కు ఒక పెళ్లి సంబంధం వాళ్ళు నిశ్చితార్ధంకు ముందు గొలగమూడి లో సాయి వాళ్ళ కుటుంబాన్ని కలిసి స్వామి దర్శన చేసుకొని వెళదామని కుటుంబ సహితంగా వచ్చారు. వాళ్ళు సార్ వాళ్ళ ఇంట్లో ఉన్న సాయి ఉండే పోర్షన్ సాయి మాస్టర్ నిలయము మొ|| చూసి ఇక్కడ పాములు ఏమి రావు కదా? అని అడిగారు. సాయి "వాని భయమేమి లేదు" అన్నాడు. చిత్రంగా వాళ్ళను ఆటో ఎక్కించి రాగానే ఒక పాము సార్ ఇంటికి మాష్టారు నిలయానికి మధ్య దారిలో కనబడింది. శ్రీ సార్ శివరత్నాన్ని అదిలించమనగా అది దాని దారిన వెళ్లి పోయింది. ఆ జీవి (అక్కడే ఉన్నా) కొద్ది సమయం ముందు కనపడి ఉంటే వారందరూ భయభ్రాంతులు అయి ఆ సంబంధము అప్పుడే చెడిపోవటము - సాయి అక్కడ ఉండటం వల్లనే అని సాయి బంధువులు భావించడం జరిగేది. ఏ జీవి ఎపుడు రావాలో, ఎవరికి కనపడాలో (ఏమి ఎలా జరగాలో) అంతా సద్గురు శ్రీ సార్ నిర్ణయము అనిపిస్తుంది. ఈ సంఘటనతో నిమిత్తం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

లేకుండానే తరువాయి కాలంలో సంఘటనల వాల్ల ఆ సంబంధం జరగలేదు. సద్గురు అపార కృపను గుర్తించి, విశ్వరూపుడైన వారి నిర్ణయాన్ని సంతోషము, తృప్తిగా స్వీకరించడమే కర్తవ్యము అని ఈ సంఘటన ద్వారా భోదిస్తున్నారు.

**సాధారణత్వం**


ఒకసారి ఉచ్చూరు వాస్తవ్యులైన శ్రీనివాస్ గారు పదివేల రూపాయలకి చిల్లరగా 50 పైసలు, ఒక రూపాయి చిల్లర బిళ్ళలు - రెండు బస్తాలు సుబ్బరామయ్య సార్ దగ్గర పెట్టారు. తరువాత తీసుకు వెళ్ధామనుకుని తమ ఇంటికి వెళ్ళిపోయారు. రెండు నెలల తర్వాత శ్రీనివాస్ గారు గొలగమూడికి వచ్చి తమ ఇంటికి బయలు దేరినప్పుడు సుబ్బరామయ్య సార్ అంత బరువైన చిల్లర బస్తాలు రెండింటినీ మోసుకుంటూ ఆటో స్టాండ్ తీసుకువచ్చి ఆటోలో పెట్టి శ్రీనివాస్ గారితో బస్సులో జాగ్రత్తగా పెట్టించుకుని ఇంటికి తీసుకు వెళ్ళు అని చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

శ్రీనివాస్ గారికి **“సాధారణత్వమంటే ఇలానే ఉంటుందా?”** అని అనిపించింది.

శ్రీనివాసులు గారికి మాస్టర్ గారితో పరిచయం ఉండటం వలన సుబ్బరామయ్య సార్ శ్రీనివాస్ గారిని గురుబంధువుగా చూసేవారు. ఒకసారి సత్సంగంలో అవధూత లీల చదువుతూ ఉంటే ఒకతను వచ్చి సార్ కాళ్ల మీద పడి 'మీరు అంత గొప్ప పుస్తకాన్ని మాకు ఇచ్చారు. మీరు పూజ్యులు. మీకు నమస్కారం చేసుకోవాలనుకుంటున్నాను సార్' అని అన్నారు. అప్పుడు సార్ అతనితో **"ఈ భూమి మీద నేను బ్రతకాలని లేదా! భరద్వాజ మాస్టర్ గారు వ్రాసారు. నేను సేకరణ మాత్రమే చేశాను. అది ఆ గ్రంధంలో వ్రాసి ఉన్నది. అది నువ్వు చూడలేదా?"** అని చెప్పి అతనిని మందలించారు.

**శ్రీ సార్ సాధారణత్వానికి మరో మచ్చు తునక:**


ఒకరోజు శ్రీ సార్ సైకిల్ మీద బియ్యం మూట తీసుకురావడానికి (సార్ వాళ్ళ అబ్బాయి) శేషయ్యను పంపుతున్నారు. సాయి ‘సార్!, సార్! నేను కూడా శేషయ్యతో పాటు వెళ్లి బియ్యం మూట తెస్తాను సార్!’ అంటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సార్ అన్నం పెట్టడం ఎంతవరకు వచ్చింది? అని అడిగారు. సాయి 'కుక్కర్ పెట్టడం ఇప్పుడే అయింది' అన్నాడు. సార్ "సరే! నేను కుక్కర్ కడతాను, తలుపు వేస్తాను నీవు వెళ్ళు" అని చెప్పి వెళ్ళమన్నారు. సాయి అప్పుడే కూర తరగటం, కుక్కర్ పెట్టడం పూర్తి చేసి కూర తొక్కు వదిలేసే బయల్దేరాడు. **కుక్కర్ కట్టడానికి వెళ్ళినప్పుడు సార్ ఆ రూమ్ లో కూర తుక్కు చూసి అది కూడా ఎత్తి వేశారు.** కనీసం సాయికి చెప్పను కూడా చెప్పలేదు. తర్వాత ఎప్పుడో సాయికి అది ఎరుకలోకి వచ్చింది. **ఇంతటి సాధారణత్వం నరనరాలలో జీర్ణించుకుని, సంపన్నత్వం, సద్గురుసేవలతో పునీతులై మన మధ్య చరించిన శ్రీ సార్ స్మరణ నిస్సంశయంగా అత్యంత ఆనందకరము, పాపనాశకము.**

**యోగీశ్వరుడు**


ఒకానొక సమయంలో శివరత్నం స్వగ్రామంలో తీవ్రమైన కరువు, అనావృష్టి ఏర్పడి పంటలకు ఎంతో నష్టం వాటిల్లడం వల్ల ఎంతోమంది అన్నానికి సైతం ఇబ్బంది పడటం జరిగింది. ఆ సమయంలో అతనికి అందరికీ మేలుగా బాబా సేవగా ఏదో ఒకటి చేయాలనిపించింది. బియ్యం దొరకడమే ఇబ్బందిగా ఉన్న ఆ సమయంలో వర్తకులు బియ్యం రేటు కూడా మూడింతలు పెంచేసారు. అతను గూడూరులో బియ్యం మిల్లులో తక్కువ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


ధరకు దొరికే బియ్యం అచ్చట కొని స్వయంగా తెచ్చి వాళ్ళ ఊరులో లాభం తీసుకోకుండా అమ్మటం గొప్ప సేవ అనిపించి సార్ కి చెపితే శ్రీ సార్ 2000 రూపాయలు ఇచ్చి, ఆ డబ్బు పెట్టుబడిగా పెట్టి ఆ పని ప్రారంభించమన్నారు. సారు చెప్పినట్లే అలా చేయగలగటం, ఎందరో లబ్ది పొంది తృప్తి చెందటం జరిగింది. ఆ సమయంలోనే అతని ఊరిలో ఎన్నో మందిరాలు బీడు పట్టి ఉండటం బాధనిపించి, ఆ విషయాన్ని అతను సార్ తో విన్నవించాడు. సార్ అతనికి 116 రూపాయలు ఇచ్చి "వాటిని ఖర్చు చేయక, పూజలో పెట్టి విరాళాలు సేకరించి ఆ మందిరాలలో దీపం పెట్టమన్నారు. ఆ తర్వాత భక్తుల నుండి డబ్బు, బియ్యం, సరుకులు, సిమ్మెంటు, ఇసుక, రాళ్లు మొదలైనవి విరాళాలుగా కొన్ని వేలు వచ్చాయి. దానితో సంతర్పణ చేసిన రోజునే కుంభవృష్టి కురిసి అనావృష్టి తీరటం జరిగింది. **యోగీశ్వరుడైన శ్రీ సార్ కు నివేదించి చేసిన పుణ్య కార్యానికి ఫలితం అనంతము. పంచభూతాలు శ్రీ సద్గురుని ఆదేశాలను అనుసరిస్తాయి అని ఈ అనుభవము తెలుపుతుతోంది.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## దైవం మానుష రూపేణ

**"ఇంద్రియాలకు మనస్సుకు అతీతమైన దైవము, భగవంతుడు మనకు ఎలా తెలియబడతాడు ?" అన్న ప్రశ్న అడిగి శ్రీ భరద్వాజ మాస్టారు "ఆది గురువు అయిన శ్రీ దత్తాత్రేయుడు మానవ రూపంలో వివిధ మహాత్ములుగా అవతరించి తనకు తనే లభ్యం "దత్తం" అవుతారు." అలా దైవం మనవ రూపంలో అవతరించినప్పుడు అతి సాధారణంగా ఉంటూనే అతిత శక్తి సామర్ధ్యాలు కలిగి ఉంటారని; వారి ప్రత్యక్ష సన్నిధిని, సాంగాత్యాన్ని, సాహచర్యాన్ని ప్రసాదిస్తూ, మనతో మమేకమై సన్మార్గవర్తనులను కావిస్తారని తెలుపుతారు. ఎంతో కఠిన - సుధీర్గ సాధన - పరిశ్రమతో కాని సాధ్యం కాని ఆత్మ వికాసం అట్టి "మానుష రూపేణ లభ్యమైన దైవం" యొక్క ప్రేమ, సామర్ధ్యము, జ్ఞానము వల్ల మనకు వారి ప్రసాదితమైన అనుభవాలలో ప్రతిబంబించగా, అత్యంత సులభము సహజము గానే "సద్గురు సమాశ్రయము - శరణాగతి" గా అనుగ్రహింప బడుతుంది "భాగవతము", అందరి మహాత్ముల జీవిత చరిత్రలు తెలుపుతాయి.**

**సాయికి వాళ్ళ కుటుంబాన్ని శ్రీ సార్ "సద్గురు సమాశ్రయం" వైపు నడిపించిన సంఘటనలను కొన్నింటిని ఇచ్చట స్మరించుకుంటున్నాడు.**


శ్రీ సార్ బ్రహ్మంగారి మఠం వద్ద సత్సంగం లో **"స్వామి కృప కలిగితే అన్నీ వారే చూసుకుంటారు, మనను వారి ఇష్ట ప్రకారం నడిపిస్తారు, మన భాద్యత వారే వహిస్తారు"** అని చెప్పారు. సాయి వాళ్ళ అమ్మ గారు, లక్ష్మి గారు (దమ్మపేట) స్వామి కృప ఎలా కలుగుతుంది సార్? అని అడిగారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**శ్రీ సార్ "మీరు నెల నెల గొలగమూడి రండమ్మ ! స్వామి కృప కలుగుతుంది"** అని చెప్పారు. మొదటి నెల అలానే వచ్చారు. అప్పుడు అన్నశాలలో (బయట) అన్నం తినడం వల్ల లక్ష్మి గారికి అనారోగ్యం అయింది. గొలగమూడి వచ్చినప్పుడల్లా బయట తినడం, అనారోగ్యం రావటం ఇబ్బంది అని, 'ఇంక రాలేను సార్' అని చెప్పి సార్ కి లెటర్ రాశారు.

శ్రీ సార్ రిప్లై లో స్వామి సన్నిధిలో గడపడానికి బయట తినడం వల్ల ఇబ్బంది అయితే మీరు మా ఇంట్లోని ఒక రూమ్ లో వంట చేసుకుని తింటూ స్వామి దర్శనము, సేవ చేసుకోవచ్చు. ఆ రూమ్ మీకే ఇచ్చేస్తాను. అలా చేయాలి కానీ స్వామి సన్నిధిని వదులుకోవద్దు అని చెప్పి వ్రాశారు. శ్రీ స్వామిని ఆశ్రయించిన వారికి సైతం స్వామితో అభేదులైన శ్రీ సార్ అవ్యాజకరుణతో ఆశ్రితకల్పవృక్షమై స్వామికృపను వారి కుటుంబమంతటికి అందించుటకు అవధులు లేవు. మచ్చుకు కొన్ని సన్నివేశాలు :


1. శ్రీ సార్ ఇంట్లోనే ఒక రూమ్ అప్పటినుండి ఇలా స్వామిని దర్శించి వంట చేసుకొని సేవించుకునే భక్తులకు, అక్కడ వండుకుని ఉండేందుకై శ్రీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

సార్ ఇచ్చి వేశారు. **“నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీహరి”** అన్న రీతిలో శ్రీ సార్, భక్తులకు స్వామిని సేవించుకొనే అవకాశం కలిగించడం కోసం తన స్వంత ఖర్చుతో నిర్మించుకొన్న రూమ్ ను ఇవ్వటమే కాక ఆ రూమ్ లో గ్యాస్, వంటపాత్రలు మొ|| అవసరమైన వసతులు అన్నీ ఏర్పాటు చేసి సహకారం అందించడం శ్రీ సార్ కే చెల్లింది. సార్ తాము చేసిన సేవకు ఏనాడూ ధన సహాయం ఆశించలేదు, అడగలేదు. సార్ మాత్రమే గాక సార్ కుటుంబ సభ్యులు ఎవరికీ అలాంటి ఆలోచన సార్ భౌతికంగా ఉన్నప్పుడే గాక, సార్ సమాధి అయిన తర్వాత కూడా లేక పోవటం ఆదిదంపతులను తలపించే సార్ కుటుంబానికే చెల్లింది. వచ్చిన వాళ్ళు శ్రీ స్వామివారి సేవ చేసుకుని వెళితే శ్రీ సార్ ఎంతో తృప్తి పడేవారు.

2. సాయి సుబ్రహ్మణ్యంకు ఒక సమయంలో అనారోగ్యమై ఒకసారి (మైనర్) హార్ట్ ఆపరేషన్ అవసరం అనుకున్నప్పుడు శ్రీ సార్ “నీకు అవసరమైతే 50,000 రూపాయలు నేను ఇస్తాను” అని సాధారణంగా (casual గా) అన్నారు. తరువాత ఆపరేషన్ అవసరమన్నప్పుడు అడగకనే శ్రీ సార్ 50 వేల రూపాయలు అప్పటికప్పుడు బ్యాంకుకు వెళ్లి తీసుకోమని ఇచ్చారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

సత్య సంధులు శ్రీ సార్. స్వామిని / తనను ఆశ్రయించి ఉన్న భక్తుల కష్టాలను తనవిగా భావించి అడుగకనే సేవ / సాయం అందివ్వటం శ్రీ సార్ కు సహజ దివ్య గుణము.


3. సాయి సుబ్రహ్మణ్యంకు PhD లో సీటు వచ్చాక అక్కడ చదువుకునేటప్పుడు అన్నం అరగకుండా ఉంటే శ్రీ సార్ ఒక రోజు సత్సంగానికి ఒక కవర్ లో ఏదో (మూట) తీసుకొని వచ్చారు. ఆ మూట సత్సంగం తర్వాత సాయికి ఇస్తూ "ఇది ఆడించిన బియ్యం రవ్వ. నీవు రోజు ఇది వండుకుని తిని రాత్రి హాయిగా నిద్రపో" అని చెప్పారు. అలా ఏమీ అడగకనే ఎంతో శ్రమించి తన పరిధిలోకి వచ్చిన వారందరిలో స్వామిని దర్శించి వారి సాయం అందించేవారు. అది సాయికి ఆశీస్సులే కాకుండా దివ్యమైన ఔషధంగా పని చేసి, అప్పటిలో అరుగుదల, నిద్ర వంటి అతని ఇబ్బందులు తొలగాయి. కరుణాసముద్రులు, సర్వసమర్థులే కాక, అంతటి సాధారణత్వం నరనరాలలో జీర్ణించుకుని సద్గురుసేవ చేసే ఉత్తమ మార్గదర్శకులు శ్రీ సార్.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

4. ఒక సమయంలో సాయికి ఉడికించిన కూరలు కూడా సరిగా అరగకుండా ఉంటే సాయి Chennai వెళ్ళేటప్పుడు శ్రీ సార్ ఇంట్లో నుండి వారి మిక్సీ తీసుకు వచ్చి సాయికిచ్చి కూరలు ఉడికించాక మిక్సీ వేసుకొని తినమని, ఫ్రూట్ జ్యూస్ మొ|| చేసుకోవడానికి ఉంటుంది అని, అలా చేసి ఆరోగ్యం ఎలా ఉందో లెటర్ల ద్వారా తెలుపమన్నారు. అసలు సార్ ను సాయి ఏమీ అడగకనే, కనీసం ఇది అవసరం ఉంటుందని కూడా అనుకోకనే ఇలా అవసరమైనది, సార్ వ్యక్తిగతమైన వస్తువులను, ధనాన్ని, శ్రమను వెచ్చించి చేయడం "సార్ అనంత పదసేవలో భాగం". నిజానికి శ్రీ సార్ జీవితము మొత్తం వారి సద్గురు "అనంతమైన పదసేవలో భాగం" అని చూసిన వారికందరికీ తేటతెల్లమైన విషయమే.


5. ఆ సమయంలోనే సాయికి విరోచనం సాఫీగా అయ్యేది కాదు. సాయితో శ్రీ సార్ దాని వల్లనే అన్ని ప్రాబ్లమ్స్ వస్తాయి అని చెప్పి, ఎనీమా తీసుకోవచ్చని సలహా ఇచ్చి, ఎలా తీసుకోవాలో సాయికి తెలియకుంటే శ్రీ సార్ చేసి చూపించి నేర్పించారు. ఆశ్రితులకు ఆరోగ్యము, స్వామిసేవ చేకూర్చేందుకు శ్రీ సార్ చేసిన కృషి అనన్యము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి


6. Ph.D. చేసేటప్పుడు మొదటి సంవత్సరంలో సాయి సుబ్రహ్మణ్యం వారం వారం శ్రీ స్వామివారి సన్నిధికి వస్తుంటే శ్రీ సార్ ప్రోత్సహించే వారు. అతని ఆరోగ్యం కూడా స్వామివారు తగ్గిస్తారు అని చెప్పేవారు. సంవత్సరానికి కొంత ఆరోగ్యం చేకూరటం, Ph.D. సూపర్వైజర్ వర్క్ జరగడానికి నెలకు ఒక్క సారి మాత్రమే గొలగమూడి వెళ్ళమని చెప్పడం జరిగింది. శ్రీ సార్ ఈ మార్పులకు ముందే అలా నెలకొక సారి రమ్మని మార్చి చెప్పారు. సాయికి వారం వారం వచ్చే అలవాటు నుండి, నెలకు ఒక్కసారి మాత్రం రావటం చాలా ఇబ్బందిగా ఉండేది. సాయికి సార్ సందేశం ప్రతి చిన్న విషయంలో లేకుంటే చాలా బాధగా, భయంగా ఉండేది. **సాయి చింత తొలగించుటకు , ధైర్యం ఇవ్వడానికి రోజుకొక లెటర్ వ్రాసి పోస్ట్ చేసేవారు శ్రీ సార్.** ఎంత పని ఒత్తిడిలో ఉన్నా శ్రీ సార్ **"ఈరోజు ఒక్క క్షణం తీరిక లేదు. ఏమీ వ్రాయ లేకుండా ఉన్నాను, నీవు వ్రాయలేదు అనుకుంటావని వ్రాస్తున్నాను"** అనైన వ్రాసి లెటర్ పోస్ట్ చేసేవారు. ఇలా కొన్ని నెలల పాటు తన భక్తులకు రోజూ సమయం కేటాయించి రాయడం, శ్రమ తీసుకుని లెటర్ (తో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

పలకరించటం) వ్రాసి పోస్ట్ చేయడం లాంటి శ్రద్ధ వహించడం శ్రీ సార్ కే చెందింది.

**పరేంగిత అవగాహి, హితులకు సర్వ శుభములను ఇచ్చు వారు శ్రీ సార్.**


7. PhD అయిపోయాక గొలగమూడి లో ఉండే ప్రేరణ శ్రీ సార్ సాయి కి పెట్టారు. అయితే సాయికి సార్ దగ్గరే, సార్ వాళ్ళ ఇంట్లోనే ఉండాలని ఉద్దేశ్యము (అలా కాకపోతే ఉండ లేనని భావన). సర్వజ్ఞులైన (పరేంగిత అవగాహి అయిన) శ్రీ సార్ ఆ విషయం చెప్పకనే గ్రహించి కనీసం ఏ విధమైన లౌకిక ఆలోచన లేక శ్రీసార్ తమ పూజా మందిరం, ముందు రూమ్ కలుపుకొని, వెనకాల ఇంకొక రూమ్ నిర్మాణం చేసి మొత్తం మూడు గదులను ఒక పోర్షన్ గా సాయి నివాసానికి, పెళ్లి తర్వాత కూడా నివసించేందుకు వసతి కల్పించారు. మనం లౌకిక ఊహకు అందని విధంగా శ్రీ సార్ అక్కడ సాయి నివసించడానికి అంతటి నిర్మాణం చేసినా, సాయి నుంచి ఒక రూపాయి ఎప్పుడూ ఆశించింది లేదు. సాయి కూడా నిర్మాణానికి అసలు ఇచ్చింది లేదు. తరువాత అచ్చటనే సాయి ఇంచుమించు రెండు సంవత్సరాలు ఉండడం జరిగింది. అన్ని రోజులలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కూడా సార్ ఎప్పుడు అడిగినది కానీ, డబ్బు విషయమై మాట్లాడింది కానీ లేదు. సాయి సార్ కు ఇచ్చేవి (దక్షిణ) సాయి మాస్టర్ నిలయంకు ఇచ్చేవారు. **శ్రీ సార్ అసలు వారి పరిధిలో ఉన్నవారిని తన వారు, స్వామి వారిగా భావించడమే కాని అన్యభావం రాదు / లేదు అనిపిస్తుంది**.

8. సాయి గొలగమూడిలో ఉండే రోజుల్లో రోజూ సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేసరికి పెరటి లోని ఆకుకూరను ఆకు, ఆకు కోసి శ్రీ సార్ తో పాటు సాయికి కూడా వలిచి రోజంతటికీ కూరకు మెండుగా సరిపోయే అంత మొదటి గది కిటికీ లోంచి లోనికి వేసేవారు. అంతటి ఆకు, ఆకు కోయాలి అంటే కనీసం గంట పైన ఖచ్చితంగా పడుతుంది. **రోజూ అంత సమయం వెచ్చించి తనే సేవకులకు సేవచేయటం శ్రీ సార్ కే చెల్లింది.** "నీ భక్తుల దాసుని" అన్నమాట ఆచరణలో భోధించిన సద్గురువు శ్రీ సార్. సాయికి శ్రీ సార్ ఇచ్చిన ఆ ఆకుకూర వల్లనే మోషన్ ఇబ్బంది తొలగింది, ఆరోగ్యం సరి అయ్యింది. ఇట్టి **శ్రీ సార్ కరుణ, కృప, సాధారణత్వాల సమ్మేళనం మరెక్కడా చూడ లేము అంటే ఆశ్చర్యం కాదేమో.**


9. సాయి గొలగమూడిలో ఉండేటప్పుడు ఒక సమయంలో శ్రీ సార్ వారి ఇంటి ఆవరణలో ఆరు బయట పడుకునేవారు. శ్రీ సార్ ప్రక్కన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

పడుకోవాలని సాయి ఆరాటంతో సార్ మంచం ప్రక్కన కింద పడుకున్నాడు. కుక్కలు మొదలగునవి వస్తూంటాయని, సాయి పడుకోవడానికి ఒక బెడ్ లాంటిది ఉంటే బాగుంటుందని నాపరాయితో సార్ ఒక బెడ్ (పాన్పు) నిర్మించి, ఆ రోజు నుంచి (సాయిని) దాని మీద పడుకోమన్నారు. అలా కొన్ని రోజులు సార్ సాంగత్యంలో నిద్రించే అవకాశం శ్రీ సారే కల్పించారు. **కన్నతండ్రి కూడా అంత త్వరగా ఆలోచించి సమకూర్చలేరు. అన్ని జీవుల్లో వెంకయ్య స్వామిని దర్శించటం శ్రీ సార్ ఆచరణలో అణువు అణువునా కనిపిస్తుంది.**


10. తర్వాత కొన్ని రోజులకు సాయి మాస్టార్ నిలయంలో సేవకు ఎవరూ లేరు. అప్పుడు ఎవరైన రాత్రి వచ్చిన వారికి సాయి మాస్టర్ నిలయం మూసి ఉండటం వల్ల ఇబ్బంది కలుగుతుందని శ్రీసార్ వారిలోని భగవంతుని సేవకై "సాయి మాస్టర్ నిలయం" బయట పడుకోవడం ప్రారంభించారు. "సాయిబాబా శిరిడీలో వసతులు లేని రోజుల్లో రాత్రి వచ్చినా సరే, భక్తులను ఒక లాంతరు తీసుకొని ఎదురుపడి "కౌన్ రే !" అనే పలకరింపుతో వారి సేవ చేసేవారు. తరువాత వారిని రాధాకృష్ణ ఆయీ ఇంటికి పంపేవారు. **శ్రీ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**భరద్వాజ మాస్టర్ ఆశీస్సులతో "శ్రీ సాయి మాస్టర్ నిలయం" నిర్మాణం జరగటాన్ని సార్ ఆ భవనం భరద్వాజ మాస్టర్ కట్టించారని ప్రగాఢ విశ్వాసం. ఆలా కట్టించిన తర్వాత కూడా మనం సాయిబాబా సేవ చేసినట్లు చేయకపోతే శ్రీ మాస్టారు పాత చెప్పుకు పేడ అద్ది కొడతారు" అని సార్ చెప్పేవారు.** శ్రీ సార్ తో వారి మంచం పక్కనే నిద్రించిన అవకాశం శ్రీ సాయికి ఆ సమయంలో కూడా కల్పించారు.

**ఇలా తనకంటూ, తనదంటూ ఏదీ లేకుండా ఏదీ ఆశించకుండా జీవితం అంతా గురుసేవ గా చేయడం శ్రీ సార్ కే చెల్లింది.** "పరోపకారార్థం ఇదం శరీరం" అని శ్రీ దర్గాస్వామి వారిచే కీర్తించబడిన మహాత్ములు శ్రీ సార్.

**ప్రసాద్ శ్రీ సార్ గురుసేవగా చేసిన ఎన్నో విషయాలలో కొన్ని వ్రాస్తున్నాడు :**

- ప్రసాద్ కి వడదెబ్బ తగిలినప్పుడు ఏమీ చెప్పకుండానే సార్ చల్లటి మజ్జిగ త్రాగించి స్వస్తుడిని చేశారు.


- ప్రసాద్ కి ఒక బస్సు ప్రమాదం తప్పినప్పుడు ఆ సంఘటన వల్ల దడుపు జ్వరం వస్తే అతనికి కావలసిన పథ్యం సారే స్వయంగా చేసి పెట్టి స్వస్తుడిని చేశారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

- హైదరాబాద్ లో ఉండి సార్ పుస్తకాలు అన్నీ ప్రింట్ చేయిస్తాడు వెంకటేశ్వర రావు. అది సార్ సేవగా భావిస్తాడు. ఒకసారి అతను గొలగమూడి వస్తే సార్ ఆనందంగా వెంకటేశ్వరరావు వచ్చాడంటూ భోజనానికి అరటి ఆకుకోసుకు రమ్మని ప్రసాద్ ను పురమాయించి అతనికి భోజనం వడ్డించారు. సేవకుడు, భక్తుడైన వారి కోసం భగవంతుని ఆనందమెంతటిదో! మరియు ఇది శ్రీ అసామాన్య సాధారణత్వం!

- హైమావతి (అమ్మలు) పెళ్లి చేసుకుని తన భర్తతో కలసి గొలగమూడి సార్ దర్శనం చేసుకుంటే ఆ దంపతులకు సార్ స్వయంగా వంట చేసి పెట్టారు. అంతేగాకుండా వారిద్దరూ భోజనం చేస్తున్నప్పుడు సార్ వారి ప్రక్కనే కూర్చుని కబుర్లు చెపుతూ కూర్చున్నారు. ఎంతటి అదృష్టమో! ఆ దేవ దేవుడే ప్రక్కన కూర్చోవటమూ, స్వయంగా ప్రసాదం ఇవ్వటమంటే!!


- గొలగమూడి వీధి కాలువలు త్రవ్విస్తున్నప్పుడు రోడ్డు ప్రక్కగా త్రవ్వారు. పూర్తి చేయటానికి కాలయాపన జరిగింది. ఆ సమయంలో స్వామి మందిరం మెయిన్ రోడ్ నుండి బ్రహ్మం గారి మఠంకు వెళ్లే దారిలో ఉన్న గుంటను దాటడానికి అక్కడ ఉండే వారు ఇబ్బంది పడుతుంటే సార్ ఒక భక్తుని చేత


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

కాలువకు అడ్డంగా చెక్క వేయించారు. ఆ చెక్క వేసిన వెంటనే దాని మీద నడిచి వెళ్లిన ఒక వృద్ధురాలు ఆనందంగా కృతజ్ఞతలు, ఆశీస్సులు ఇచ్చింది. అది చూసిన సార్ మురిసిపోయారు.

- సాయి మాస్టర్ నిలయంలో ఉండే ఒక ఆడ కుక్క కడుపుతో ఉంటే సార్ ఆ కుక్కకు ప్రతిరోజూ పంచదార కలిపిన ఉత్త అన్నం పెట్టేవారు.

- హైదరాబాద్ నివాసి సాయిలక్ష్మికి ఒళ్ళంతా కురుపులు వచ్చి శరీరం శిధిలమవుతున్నప్పుడు సార్ ఆమెకు సమయం ప్రకారం జ్యూస్ చేయటం, మందులు ఇప్పించటం మొ|| చేశారు

- కాళ్ళులేని ఒక భక్తునికి సాయి మాస్టర్ నిలయంలోకి wheelchair లో వెళ్ళటానికి వెంటనే ramp ను కట్టించారు.

**తిరుమల శెట్టి నారాయణ** 10వ తరగతి పరీక్షలు అయిన తర్వాత తరచుగా స్వామి దగ్గర సేవ చేస్తుండేవాడు. సుబ్బరామయ్య సార్ అతనిని చూసి స్వామి సేవ చేయటానికి ఎక్కువ ప్రోత్సహించే వారు.

ఒకసారి సార్ అతనితో "అరేయ్! నువ్విక్కడుంటే మీ నాయన ఎక్కడికీ వెళ్ళనివ్వడు. నీవు చదువుకోలేవు. అందువలన నీవు నెల్లూరులో ట్యూషన్ కి వెళ్లి 10 వ తరగతిలో తప్పిపోయిన సబ్జెక్ట్ లని క్లియర్ చేయి" అని చెప్పారు. అతను సుబ్బరామయ్య సార్ చెప్పినట్లే నెల్లూరులో ట్యూషన్ కి వెళ్లి సెప్టెంబర్ కల్లా అన్ని సబ్జెక్ట్ లని క్లియర్ చేశాడు.


పరీక్షల తర్వాత గొలగమూడిలో అతను తన నాన్నతో వ్యవసాయం, బర్రెలను చూసుకోవటం, స్వామి మందిరంలో సేవ చేస్తూ ఉండటంలో అతనికి ఒక్క క్షణం తీరిక ఉండేది కాదు. కొన్ని రోజుల తర్వాత ఎవరికీ చెప్పకుండా అతను స్వామి దగ్గర చీట్లు పెట్టాడు - ఏమని ఇంటర్మీడియట్లో చేరాలా, ఐ టి ఐ లో చేరాలా, పాలిటెక్నిక్ లో చేరాలా అని పెడితే స్వామి పాలిటెక్నిక్ లో చేరమని స్వామి ఆదేశం ఇచ్చారు. దాన్ని తగ్గట్లుగా అతను ఫిబ్రవరి-మార్చిలో అప్లికేషన్ తీసుకువచ్చి సార్ కి ఇచ్చాడు. అప్పుడు సార్ వాళ్ళ అమ్మాయి సుమతి రాహుకాలం చూసి మంచి ముహూర్తంలో పాలిటెక్నిక్ అప్లికేషన్ పూర్తి చేసింది. అతను పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష రాస్తే 12,000 ర్యాంక్ వచ్చింది. రెండు నెలల తర్వాత పాలిటెక్నిక్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


కౌన్సిలింగ్ కి కాల్ లెటర్ వచ్చింది. **సార్ అతని నాన్నతో పాలిటెక్నిక్ ఇంగ్లీష్ మీడియం అయితే నారాయణ ఎట్లా చేస్తాడు అని ఎన్నోసార్లు వాపోయేవారు. కానీ నారాయణ ఎప్పుడైతే వచ్చి 'స్వామి దగ్గర చీట్లు పెడితే స్వామి పాలిటెక్నిక్ లో చేరమని చెప్పారని' చెప్పాడో అప్పటినుండి సుబ్బరామయ్య అయ్యవారు స్వామి చెప్పినట్లే పాలిటెక్నిక్ చదవటానికి ప్రోత్సహించారు.** 1990 అక్టోబర్ లో కౌన్సిలింగ్ కి పిలిచారు. సుబ్బరామయ్య సార్ 'మీ నాయనకి తెలియదు నేను వస్తాను' అని చెప్పి అతనిని తిరుపతికి తీసుకుని బయలుదేరారు. ప్రయాణంలో ఒక చిత్రం జరిగింది. గూడూరులో వారు రైల్వేస్టేషన్ నుండి బస్టాండ్ కి రిక్షాలో వస్తున్నారు. వారు రిక్షా దిగుతున్నప్పుడు సార్ ఒక బస్సును చూపి అది తిరుపతి బస్ ఏమో చూడమని చెప్పారు. అతను పరుగున వెళ్లి చూస్తే అది తిరుపతి బస్సు కాదని తెలిసింది. ఈ లోపల రిక్షావాడు వెళ్ళిపోయాడు. దాంట్లో అతని సర్టిఫికెట్లు ఉన్న బ్యాగ్ ను మర్చిపోయాడు. వారు బస్టాండ్లో వెయిట్ చేస్తూ ఉంటే రిక్షా తొక్కే అతను వారిని వెతుక్కుంటూ వచ్చి ఆ సర్టిఫికెట్లు ఇచ్చాడు. అది భగవంతుని కృప అని అనుకున్నారు. తిరుపతి వెళ్ళిన తర్వాత కౌన్సిలింగ్లో శ్రీశైలంలో మెకానికల్ ఇంజనీరింగ్ సీటు ఉంది


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కానీ అతని నాన్న నెల్లూరు దగ్గర మాత్రమే చేర్పించమని, అలా చేస్తేనే డబ్బులు తక్కువ ఖర్చు అవుతాయని చెప్పటం వలన ఆ సీట్ అతను తీసుకోలేదు. గూడూరులో సివిల్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్ లో సీట్లు ఉన్నాయి. అప్పుడు సార్ "మనకు మైనింగ్లో తెలిసిన వాళ్ళు ఉన్నారు. నువ్వు తీసుకో అందువలన దాంట్లో మంచి ఉద్యోగాలు ఉంటాయి, జాయిన్ అవ్వు" అని అన్నారు. అందువలన అతను మైనింగ్ కోర్సులో జాయిన్ అయ్యాడు.


కాలేజీలో ఇంగ్లీష్ మీడియం వలన నారాయణకు పాఠాలు అర్థంగాక ఇంటికి వచ్చేసాడు. సుబ్బరామయ్య అయ్యవారికి ఈ విషయం చెప్పలేదు. అంతేగాక సార్ అంటే భయం వలన సార్ కి కనపడకుండా ఇంటి దగ్గరే ఉండేవాడు. ఒకసారి బోర్ లో నీళ్లు తీసుకొస్తుంటే, దూరం నుంచి సుబ్బరామయ్య సార్ అతనిని చూసి పిలిపించి కాలేజీ ఎలా ఉంది, ఏంటి సంగతులు అని అడిగారు. **అతను 'ఇంగ్లీష్ మీడియం పాఠాలు అర్థం కావట్లేదని, కాలేజీకి వెళ్ళను' అని చెప్పాడు. "అరే! స్వామిని అడిగితే పాలిటెక్నిక్ తీసుకోమని చెప్పారు కదా అందువలన ఆయనే చూసుకుంటాడు. నీకంటే మొద్దు వాళ్ళు ఉంటారు. కాలేజీకి వెళ్ళు, అన్నీ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**స్వామి చూసుకుంటాడు" అని సార్ ప్రోత్సహించారు.** సార్ మాట కాదనలేక భయంగానే అతను కాలేజీకి వెళ్లాడు. అక్కడ ప్రతిరోజు క్రికెట్ ఆడటం, క్లాసులకు హాజరు అవడం, పాఠాలకి నోట్స్ ప్రిపేర్ చేసుకోవడంతో రోజంతా గడిచిపోయేది. అందువలన ఇంటికి వెళ్ళాలి అనే భావన పోయింది. అట్లానే చిత్రంగా అతనికి గవర్నమెంట్ వాళ్లు హాస్టల్ రూమ్ ని ఇచ్చారు. తర్వాత రెండు మూడు నెలలకి గొలగమూడికి వచ్చినప్పుడు సుబ్బరామయ్య సార్ అతనిని చూసి "ఏమోయ్ ఎలా ఉంది కాలేజీ" అని అడిగారు. అతను ఆనందంగా 'చాలా బాగుంది సార్, నాకంటే చదవని వాళ్ళు ఉన్నారు' అని చెప్పాడు. అలా అతనికి మూడు సంవత్సరాలు జరిగిపోయింది. చివర్లో ఆరు సబ్జెక్టులు మిగిలిపోయాయి. అతను ఇంటికి వచ్చి సార్ దగ్గర కూడా వెళ్లలేదు. తన నాన్న చేత చెప్పి పంపించాడు. అతని నాన్నని సార్ అడిగి వాడిని ఒకసారి నా దగ్గరికి వచ్చి మాట్లాడమను అని చెప్పారు. అతను వెళ్లి సార్ తో మాట్లాడితే "తడవుకు రెండు చొప్పున వ్రాస్తే సంవత్సరంలో సబ్జక్ట్స్ అయిపోతాయిరా, నువ్వు ట్యూషన్ చెప్పించుకొని



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

సబ్జెక్టులు వ్రాయి" అన్నారు. అతను అట్లానే సార్ చెప్పినట్టు చేశాడు. నాలుగు సబ్జెక్టులు పూర్తి అయిపోయాయి.


నారాయణ నాన్నకి సుబ్బరామయ్య సార్ సాధన చేస్తున్నారని, అక్కడున్న స్వామి సేవకులు అందరికీ సార్ అంటే ఇష్టం కాబట్టి అభిమానం. అతని నాన్న సుబ్బరామయ్య సార్ కి ఏదైనా పని ఉంటే అతనిని ప్రోత్సహించి మిగిలిన పనులు ఏమీ చెప్పకుండా ఉండేవాడు. అందువలన సార్ అమ్మాయి సుమతి పెళ్లికి సార్ తో పాటు దగ్గరుండి నారాయణ పనిచేశాడు. సుమతక్క పెళ్లి అయిన తర్వాత సార్ అతనిని కలిచేడులో తనతో పాటు పనిచేసిన నారాయణరావు అనే ఫ్రెండ్ తో మాట్లాడి ఆయన దగ్గర మ్యాథమెటిక్స్ ట్యూషన్ చేరమన్నారు. అంతేకాదు చూపించడానికి సార్ స్వయంగా వచ్చి, ఆయనతో మాట్లాడి ఆయన్ని సార్ తనదైన శైలిలో బలవంతం చేసి ఒప్పించారు. ఆయనకి ఏదో శాస్త్రం తెలుసు- అందువలన సార్, నారాయణ ఏ దిక్కు నుండి వచ్చారు అనే విషయాలు చూసి సుబ్బరామయ్య సార్ తో నారాయణ పాస్ అవుతాడు అని,  సాయంత్రం మాత్రమే చెప్తాను రమ్మని చెప్పారు. ఆయన చెప్పినట్లు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నారాయణ రోజుకి ఏడు గంటలు కష్టపడేవాడు. దానితో అప్పుడు రాసిన మ్యాథమెటిక్స్ సబ్జెక్టు క్లియర్ అయిపోయింది.

ఇంకొక సబ్జెక్టు సర్వేయింగ్ ఉంది. నారాయణ గూడూరు వెళ్లి అక్కడే కాలేజీ దగ్గర హాస్టల్లో ఉండి ప్రిపేర్ అవుతూ ఉండేవాడు. ఒకసారి ప్రిపేర్ అవుతూ ఉంటే అతని మైనింగ్ హెడ్ అతనిని చూసి కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు చదువుకోమని చెప్పారు. అతను అట్లానే చదివాడు. ఆ క్వశ్చన్స్ ఎగ్జామ్లో రావటం, అతను ఆ సబ్జెక్టు క్లియర్ చేయటం చాలా చిత్రంగా జరిగిపోయింది. స్వామి పాలిటెక్నిక్ అని చీట్ల ద్వారా చెప్పటమే గాక పాలిటెక్నిక్ డిగ్రీ కూడా స్వామి ఇప్పించారు. అతనికి మంచి ఉద్యోగం వచ్చి ఆ ఉద్యోగంలో మంచి పేరు వచ్చింది. అతని పై ఆఫీసర్ కి అతని పనితనం మీద చాలా నమ్మకం. అది అతని అదృష్టం.


సుబ్బరామయ్య వారు చెప్పినట్లు చేస్తే ఇబ్బందులన్నీ తొలగిపోతాయి, చెప్పినది చేయకుండా ఉంటే ఇబ్బందులు వస్తాయి అనటానికి ఇది ఒక ఉదాహరణ: నారాయణ అక్కకు, ఆమె భర్తకు తగువై ఆమె పుట్టింటికి వచ్చింది. నారాయణ నాన్నతో సుబ్బరామయ్య సార్ "మనం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఆడపిల్ల వాళ్ళం తగ్గి ఉండాలి. నువ్వు వెళ్లి మీ అల్లుడితో మాట్లాడి అమ్మాయి కాపురం సరిచేసి రా" అని చెప్పారు. కానీ నారాయణ నాన్న మొండి పట్టుదలతో వెళ్లలేదు. కొంతకాలం తర్వాత నారాయణ బావ రెండో పెళ్లి చేసుకున్నాడు. నారాయణ అక్క ఆత్మహత్య చేసుకుంది. సార్ మాట వింటే బాగుండేది అని అతనికి అనిపించింది.

నారాయణకు మ్యారేజ్ విషయంలో పెళ్లి సంబంధాలు చూస్తున్నారు అని సార్ తో చెప్పాడు. ఇప్పుడు పెళ్లి చేసుకున్న అమ్మాయి గురించి "ఆమెకు ఏమీ రాదు ఎక్కువ చదువుకోలేదు, ప్రపంచ జ్ఞానం లేదు" అని సార్ తో చెప్పాడు. సార్ "పెళ్లి చేస్తే నీకే బయట ప్రపంచం గురించి నేర్పిస్తుంది లేరా" అని చెప్పారు. ఆ అమ్మాయితోనే అతని పెళ్లి జరిగింది. ఇప్పుడు ఆ అమ్మాయే అతనికి వాట్సాప్ ఎలా ఉపయోగించాలో, వాట్సాప్ లో కాలింగ్ ఎలా చేయాలో, మెసేజ్ లు ఎలా చూడాలి అన్నీ కూడా నేర్పిస్తుంది. సార్ చెప్పిన మాట జరుగుతోంది.


నారాయణ సార్ ని సామాన్య మనిషిగానే చూశాడు. కానీ ఆయన గొప్ప మహనీయుడని అతనికి తెలియదు. వేణుగోపాల్ గారు ఎప్పుడైతే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సార్ కి నమస్కారం చేసి, సార్ కి అన్నీ తెలుసు నారాయణ అన్నప్పుడు మాత్రమే అతను సార్ కి నమస్కారం చేసుకోవటం మొదలు పెట్టాడు. అంతేకాకుండా సార్ ఇంటి దగ్గర బావి త్రవ్వేటప్పుడు ఒక రాత్రి వర్షం వచ్చింది. సార్, నారాయణ దగ్గరగా వదుక్కొని పడుకొని ఉన్న సంఘటనను గుర్తు చేసుకుంటుంటే **సార్ అంత గొప్ప మహనీయులైనా ఎంత సామాన్యంగా ప్రవర్తించారు** అనేది అర్థం అవుతోంది.

సార్ దగ్గర అతనికి ఎన్నో సార్లు 'సార్ కి అన్ని విషయాలు' తెలుసు అనే సంఘటనలు కొన్ని ఇక్కడ ప్రస్తావించబడ్డాయి.

1. సాయి మాస్టర్ నిలయం నిర్మాణం జరుగుతున్నప్పుడు కసుమూరు వెళ్లి బెడ్ కంకర తీసుకురా అని చెప్పి అతనిని పంపించారు. అక్కడ ఎవరితో మాట్లాడాలి, అడ్రస్ అన్నీ చెప్పారు. అతను అక్కడికి వెళ్ళి సార్ చెప్పిన అడ్రస్ ప్రకారం వెళితే అన్ని పనులు చాలా త్వరగా అయిపోయాయి. సార్ దగ్గరికి వచ్చి మీకు అక్కడ అడ్రస్ ఎలా తెలుసు అంత కరెక్ట్ గా చెప్పారు అని అడిగితే ఒక నవ్వు నవ్వారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

2. ఇంకొకసారి స్టోన్ హౌస్ పేట మస్తానయ్య అనే మెడికల్ రిప్రజెంటేటివ్ ఇంటి అడ్రస్ ఇచ్చి జ్వరానికి, విరోచనాలకు, ఒళ్లునొప్పులకు మందులు తీసుకురమ్మన్నారు. ఈ మందులను సార్ దగ్గరకు ఎవరైనా అనారోగ్యంతో వచ్చి అడిగితే వాటిని వాళ్లకి ఇచ్చేవారు. సార్ 'కరెక్టుగా అడ్రస్ చెప్పారు. మీరెప్పుడైనా మస్తానయ్య ఇంటికి వెళ్లారా' అంటే "ఎప్పుడూ వెళ్ళలేదు. ఎప్పుడో నా చిన్నప్పుడు ఆ ఏరియా చూశాను. అందువల్ల నాకు తెలిసింది అట్లా" అన్నారు. మస్తానయ్య అమ్మాయి చాలా బాధపడుతూ ఒక ఉత్తరం రాసి సార్ కి అందించమంది. నారాయణ గొలగమూడిలో సార్ కి ఇస్తే సార్ చూడకుండా "అంటు రాకూడదు, బొంటు రాకూడదు" వ్రాసి ఉంటుంది అని ఆ ఉత్తరం ప్రక్కన పెట్టి సార్ స్నానానికి వెళ్లారు. నారాయణ ఆ లెటర్ తీసుకుని చదివాడు. దాంట్లో కరెక్ట్ గా ఆ అమ్మాయి తన పెళ్లికి అంటు రాకుండా చేయమని వెంకయ్య స్వామిని ప్రార్థించమని వ్రాసింది.


కేవలం 'సార్ చెప్పడం వల్ల మాత్రమే భరద్వాజ మాస్టర్ కృప పొందగలిగాను' అని నారాయణ చెపుతాడు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

ఒకసారి నారాయణ అతని నాన్న గురించి ‘స్వామి దగ్గర ఉన్నా ఏం లాభం, కొన్ని పనులు చేస్తున్నాడు’ అని అన్నాడు. సార్ **“(స్వామి సన్నిధిలో ఉండటం) వాళ్ల పూర్వజన్మ సుకృతం. వాళ్ళ తప్పులు కాకుండా వాళ్ళలో ఉన్న మంచిని గుర్తించి అది తీసుకోవాలి”** అని చెప్పారు.

నారాయణ ఇంటికి సార్ ప్రత్యేకంగా వచ్చి గుంట త్రవ్వించి శంకుస్థాపన చేశారు. సార్ చెప్పినట్లుగానే వారు ఇల్లు కట్టుకొన్నారు.

నారాయణ పెళ్లప్పుడు సార్ అతనితో "ఒక 30 నిమిషాలు పూజ చేయరా, తర్వాత నువ్వు చేయలేవురా" అన్నారు. సార్ చెప్పినట్లే చేసాడు. పెళ్లి అయిన తర్వాత నుంచి అతనికి పూజ చేయటానికి బొత్తిగా సమయం దొరకటం లేదు.


2011 సంక్రాంతినాడు నారాయణ సార్ దగ్గర పని చేసిన తర్వాత అక్కడే కూర్చుని ఉన్నాడు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సార్ అతనితో "ఇక్కడే ఉంటే ఆ అమ్మాయి తినదురా! నీ కోసం ఎదురు చూస్తుంది. వెళ్లి తిను" అన్నారు. అలానే నారాయణ ఇంటికి వెళ్ళేసరికి అతని భార్య అన్నం తినకుండా అతని కోసం ఎదురు చూస్తున్నది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నారాయణకు ఏ ఇబ్బందులు వచ్చినా కూడా సార్ దగ్గరకు వస్తే ఆ బాధలు తొలగి పోతాయి.

పని రీత్యా చీమకుర్తిలో అతను ఇల్లు తీసుకున్నాడు. అక్కడి నుండి ఒంగోలుకి రావాలని చాలా ప్రయత్నించాడు కానీ ఎక్కడా ఇల్లు దొరకలేదు. అతను సార్ దగ్గరకు వచ్చి చెప్పాడు. సార్ "దొరుకుతుందిలే" అని ఉత్సాహపరిచారు. తరువాత అతను ఏ ప్రయత్నం చేయకుండా ఉన్నాడు. అతని మేనేజరు తనకు తెలిసిన వాళ్ళు ఒంగోలులో ఉన్నారు. వాళ్ళ ఇల్లు అద్దెకు ఇస్తారు అంటే అక్కడ నారాయణ పై పోర్షన్ అద్దెకు తీసుకున్నాడు. కానీ అది మేడ మీది పోర్షన్ అవడం వల్ల అతను ఇంకొక ఇల్లు కోసం ప్రయత్నిస్తే 4,500 రూపాయల బాడుగకు గ్రౌండ్ ఫ్లోర్ లో ఒక ఇల్లు దొరికింది.


**ప్రాణాపాయం నుండి కాపాడిన సార్ :** ఒకసారి ఏప్రిల్ 24, 2016 నారాయణ పని చేసే మైన్స్ లో ఒక చోట పై నుండి ఒక బండ క్రింద పడింది. నారాయణ ఒక సంవత్సరం క్రితం ఆ బండనే తీసేయాలి అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చెప్పాడు కానీ అప్పుడు ఎవరు ఆ మాట వినలేదు. సార్ దయ వలన ఎవరికీ ఏ ప్రమాదం జరగలేదు.

2016 ఏప్రిల్ 2 నారాయణ మైన్ లో పని చేస్తున్నప్పుడు అతని కాలికింద బండ జారిపోయింది. అతను వెనక్కి పడ్డాడు, బండ ముందుకు పడింది. అలా కాకుండా అతను ముందరకు పడినట్లయితే అతనికి ప్రాణాపాయం కలిగేది. ఇది కేవలం సార్ కృప వలన మాత్రమే జరిగింది. ఎందుకంటే అంతకు ముందు ఒకరోజు రాత్రి కలలో సార్ కనబడ్డారు, నవ్వుతున్నారు. స్వామి ఈ రూపంలో కనబడ్డారు అని అతను అనుకున్నాడు. అంతే కాకుండా అతను అంతకు ముందు దర్గాస్వామి దర్శనానికి వెళ్ళినప్పుడు స్వామి అతనితో “నీవు కష్టపడి పని చెయ్, నేను చూసుకుంటాను. మంచి పేరు వస్తుంది” అని ఆశీస్సులు ఇచ్చారు. సుబ్బరామయ్య సార్, దర్గాస్వామి, వెంకయ్యస్వామి వేరు కాదు. అతను పని బాగా చేస్తాడని అతని ఆఫీసులో అతనంటే  చాలా అభిమానం.

**సార్, భరద్వాజ మాష్టారు వేరు కాదు:** చాలాసార్లు నారాయణ తన ఇంట్లో ఇబ్బందుల గురించి ఒంగోలు  మాష్టర్ గారి సమాధి దగ్గర

బాధపడితే ఆ రోజు రాత్రి గానీ ఆ తర్వాత రోజు రాత్రి కానీ సార్ కలలో కనబడి అతని మనస్సును సమాధాన పరుస్తారు. స్వప్న దర్శనం ద్వారా మేము ఇద్దరం ఒకటే అని మాష్టర్ గారు, సార్ చెపుతున్నారు అని నారాయణ చెపుతాడు. సార్ ఒకసారి నారాయణతో "నీవు నాలుగు రూమ్ లు వేసుకుంటే నీ జీవితం గడిచిపోతుంది" అన్నారు.

**పొత్తూరి వెంకటేశ్వరరావు** గారు సార్ దగ్గర చీట్లు పెట్టి ఆ ఆజ్ఞల ప్రకారం ఇల్లు కట్టిస్తున్నారు. చాలా రోజులపాటు అనుకున్న విధంగా కట్టుబడి జరగట్లేదు. దాన్ని చూసి వెంకటేశ్వరరావు సార్ పటం దగ్గర 'ఏమిటి సార్! మీరు చెప్పినట్లు చేయిస్తుంటే కూడా పని సరిగ్గా జరగట్లేదు' అని వాపోయాడు. తర్వాత సోమవారం వస్తామన్న బేలుదారు శుక్రవారం వచ్చి ఆదివారం కూడా పనిచేస్తూ ఒక వారం లోపల అంతకు ముందు జరగని పని కూడా అయిపోయింది. దానితో సార్ నిత్య సత్యులు అని వెంకటేశ్వరరావుకు దృఢపడింది.


వేణుగోపాల్ గారి నాన్నగారికి అనారోగ్యంతో ఒకనాడు స్పృహ లేకుండా పడిపోయారు. వేణుగోపాల్ గారి తమ్ముడు, తిరుమల శెట్టి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

నారాయణ ఆయనను పరీక్ష చేసి చనిపోయారని తెలుసుకున్నారు. వెంటనే గుజరాత్ లో పని చేస్తున్న వేణుగోపాల్ కి ఫోన్ చేసి త్వరగా రమ్మని చెప్పారు. వేణుగోపాల్ నెల్లూరుకి ట్రైన్ లో దిగిన తర్వాత ఇంటికి వెళ్ళే ముందర గొలగమూడి వెంకయ్యస్వామి దర్శనం చేసుకుని వెళదామని సార్ దగ్గరకు వచ్చారు. ఆయన ఏమీ చెప్పకుండానే సార్ అతనితో **"మీ నాన్న బాగానే ఉన్నాడు. నువ్వు స్వామి దర్శనం చేసుకుని వెళ్ళు"** అని చెప్పారు. అలానే వేణుగోపాల్ గారు ఇంటికి వెళ్లేసరికి వాళ్ళ నాన్నగారు అంగడిలో కూర్చుని పని చేసుకోవటం చూసి వేణుగోపాల్ గారు ఆశ్చర్య పోయారు. భోజనాల దగ్గర వాళ్ళ నాన్నగారు 'నేను యమ భటుల దగ్గరకి వెళ్ళాను. కానీ నన్ను మరలా పంపించేశారు' అని చెప్పారు. అక్కడ నుండి 2-3 రోజుల తర్వాత వేణు గోపాల్ వాళ్ళ అత్తగారింటికి వెళ్లారు. తర్వాత 2 రోజులకు వాళ్ళ నాన్నగారు శరీరం వదిలివేశారు. వేణుగోపాల్ అంటుంటారు **"సార్ కి మా నాన్నకి బాగాలేదని ఎలా తెలుసు, అంతేగాకుండా మా నాన్న ప్రాణాలు విడిచినప్పుడు ఎంతో దూరంగా ఉన్న సార్ ఆయనకు ప్రాణభిక్ష పెట్టటం, శరీరం వదిలే ముందర 4 రోజులు**

**హాయిగా ఉంచటం అంటే సార్ సర్వసమర్ధత్వము, ఈ జగత్తు అంతా ఆయన (ఆ విశ్వ చైతన్య) క్రీడ, కృప మాత్రమే అని”.**

**కిషోర్** 2004లో మొదటిసారి గొలగమూడి కి వచ్చాడు. ఆ తర్వాత ప్రతి నెల ఒక్క సారి శ్రీ వెంకయ్య స్వామి దర్శనం చేసుకుంటూ ఉండేవాడు. సార్ దగ్గరికి వచ్చినప్పుడు సార్ మాటలు అతను వినేవాడే కానీ ఏనాడూ మాట్లాడలేదు. ఒకరోజు మధ్యాహ్న ఆరతి చేస్తున్నప్పుడు సార్ తో మాట్లాడాలనిపించింది. మధ్యాహ్న హారతి అయిన తర్వాత సార్ శ్రీ సాయి మాస్టర్ నిలయం నుండి బయటకు వస్తూ అతనితో ఏమైనా మాట్లాడాలా అని అడిగారు. కిషోర్ అవునని చెప్పేసరికి కిషోర్ ని సార్ తమ ఇంటి మేడ మీదకి తీసుకెళ్లి మాట్లాడారు. అంటే అతని మనస్సులోని ఆలోచనలు సార్ కి తెలుసు.


కిషోర్ శ్రీపాద శ్రీవల్లభ స్వామి అంతర్ధానమైన కురువపురం వెళ్ళినప్పుడు క్రింద పడ్డాడు. ప్రక్కటెముకలు దగ్గర నొప్పి ఉండేది. స్వామి విభూతి రాసినా నొప్పి తగ్గలేదు. బ్రహ్మం గారి మఠం దగ్గర సార్ కి చెపితే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

విభూతి రాయమన్నారు. సార్ చెప్పినట్లు విభూతి రాసిన రెండు రోజులకు నొప్పి తగ్గిపోయింది.

కిషోర్ 40 రోజులు సమ్మర్ హాలిడేస్ లో గొలగమూడిలో దీక్ష చేస్తున్నాడు. దీక్ష మధ్యలో అతనికి మోకాలు నుంచి కాళ్ల క్రింద వరకూ దురద పుట్టింది. అతను తన కాళ్ళను దాదాపు ప్రతి నిమిషం గీక్కునేవాడు. ఒకరోజు బాధ భరించలేక మనస్సులో శ్రీ సుబ్బరామయ్య సార్ మహనీయులయితే తనకు దురద తగ్గిపోవాలి అని అనుకున్నాడు. చాలా చిత్రంగా రెండు మూడు గంటల తర్వాత దురద పోయింది.

**మదన్ కుమార్** పిల్లవాడికి మార్చి 2020 లో జలుబు దగ్గుగా ఉండేది. కనీసం మూడు నెలల నుంచి ఇబ్బంది పడుతున్నాడు. ఆ సమయంలో కరోనా అని చెప్పి డాక్టర్ దగ్గరికి తీసుకు వెళ్లి పరీక్షించడానికి భయపడ్డారు. ఎప్పుడైతే ప్రతిరోజూ 8:30 గంటలకు పిల్లల (Kids) సత్సంగం స్టార్ట్ అయిందో, ఆ తర్వాత మూడు రోజులకల్లా మదన్ కుమార్ పిల్లవాడికి జలుబు, దగ్గు తగ్గిపోయాయి.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**